

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 255 | ది. 18-12-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 255 | Date : 18-12-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


## హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో ఉప రాష్ట్రపతి పర్యటన

**హైదరాబాద్, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** భారత ఉప రాష్ట్రపతి సి.పీ. రాధ కృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకొని అక్కడనుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడనుండి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడినుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. కాగా, ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు.

# జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

- 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' మన విధానం
- నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు
- విమర్శలకు బెదిరేది లేదు... పీపీపీతోనే మెరుగైన వైద్య సేవలు
- 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు








**అమరావతి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని, నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్ధవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు.

**ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి..** ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి.' అని అన్నారు.

**పరిపాలనలో పవన్, లోకేష్ భేష్..** ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని, మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్ధవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం అన్నారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే... అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ. 3.90 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు. గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యం అయిపోయిన కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ పునరుద్ధరించామని చెప్పారు.

**సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్..** 'సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ. 14 వేలు ఇచ్చాం. దీపం-2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

## తెలంగాణలో ముగిసిన పంచాయతీ పోరు

### మొత్తం మూడు విడతలు కంప్లీట్

**హైదరాబాద్,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల పోరు ముగిసింది. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించింది స్టేట్ ఎలక్షన్ కమిషన్. డిసెంబర్ 11న ఫస్ట్ ఫేజ్, డిసెంబర్ 14న సెకండ్ ఫేజ్, డిసెంబర్ 17న థర్డ్ ఫేజ్ పోలింగ్ జరిగింది. అక్కడకక్కడ చెల్లాచెదురు ఘటనలు మినహా మూడు దశల పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలక్షన్ కమిషన్, పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం (డిసెంబర్ 17) ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ సమయం ముగిసినా చాలా చోట్ల ఓటర్లు క్యూ లైన్లలో బారులు తీరారు. దీంతో పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి మధ్యాహ్నం 1 గంటల లోపు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల సంఘం అధికారులు. కొన్ని చోట్ల చెల్లాచెదురు ఘటనలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మూడో విడతలో 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు ఎన్నికలు జరిగాయి. సర్పంచ్ పదవికి 12,652 మంది, వార్డు సభ్యుల స్థానాలకు 75,725 మంది క్యాండిడేట్స్ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

## కలవర పెడుతున్న కోతులు, అడవి ఆవులు

- సమస్య పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు గౌరవ సీఎం ఆదేశాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**అమరావతి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఎన్‌టీఆర్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ కోతులు ప్రజల్ని కలవరపెడుతున్నాయని.. అదేవిధంగా నందిగామ నియోజకవర్గంలో అడవి ఆవులు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్న విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రికి వివరించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కలెక్టర్ల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కోతులు, అడవి ఆవుల సమస్యను గౌరవ సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ఉన్న మార్గాలపై దృష్టిసారించనున్నట్లు గౌరవ సీఎం చెప్పారన్నారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, పశు సంవర్ధక, అటవీ మున్సిపల్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఆదేశాలిచ్చారన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని వివిధ వార్డుల్లో కోతులు స్థానికులను ఇక్కట్లకు గురిచేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడుతున్న ఘటనలు తరచు చోటుచేసుకుంటున్నాయి. ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్న ఉదంతాలు ఎదురవుతున్నాయి. గ్రామాల్లో అయితే ముఖ్యంగా ఉద్యాన పంటలను నాశనం చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. అదేవిధంగా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలంలోని గ్రామాల్లో పంటలను అడవి ఆవులు ధ్వంసం చేస్తున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు కలెక్టర్ లక్ష్మీశ.. సమన్వయ శాఖల అధికారులతో కలిసి ఇప్పటికే వెలది గ్రామం వద్ద డ్రోన్లతో అడవి ఆవుల జాడను పరిశీలించారు. ఈ సమస్య పరిష్కారానికి సరైన మార్గాన్ని అన్వేషించే పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కోతులు, అడవి ఆవుల సమస్యను కలెక్టర్ లక్ష్మీశ గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి భారీ ప్రోత్సాహం

- అనంతపురం, విజయనగరంలలో రెండు కొత్త ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాలకు కేంద్రం ఆమోదం: రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తూ, ఎంఎస్ఎంఈ సంస్థలను ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఒక కుటుంబం %-% ఒక పారిశ్రామికవేత్త"కు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాల ఏర్పాటు కోసం భారత ప్రభుత్వం అనంతపురం, విజయనగరం లో ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. తమ మంత్రిత్వ శాఖకు ఒక ప్రతిపాదనను పంపి సంబంధిత మంత్రి, అధికారులకు ఎంఎస్ఎంఈ విభాగానికి మార్గనిర్దేశం చేయడం కోసం తాము చేసిన నిరంతర ప్రయత్నాలు, భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖతో ఆయన జరిపిన సంప్రదింపుల ఫలితంగా, మంగళవారం అనంతపురం, విజయనగరంలో రెండు ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. ఈ విస్తరణ కేంద్రాల ఏర్పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈ అభివృద్ధికి బాటలు వేస్తాయని, ఈ కేంద్రాలు సాంకేతిక సహాయం, నైపుణ్యాభివృద్ధి, ఇంక్యుబేషన్ మరియు కన్సల్టెన్సీ సేవలు వంటి సమగ్ర మద్దతును అందించడం ద్వారా ఎంఎస్ఎంఈ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలియజేశారు. కొత్త సంస్థల ఏర్పాటును ప్రోత్సహించి, స్థానిక ఉపాధిని కూడా సృష్టిస్తాయని తెలిపారు. ఈ చొరవ స్వర్ణ ఆంధ్ర ఏ2047 యొక్క విస్తృత దార్శనికతకు అనుగుణంగా ఉందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. ఔత్సాహిక పెట్టుబడిదారులకు సరసమైన ధరలకు భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధిని వేగవంతం చేస్తోందని తెలిపారు. ఆవిష్కరణ %ఃడ% రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్టార్టప్‌లు, హై-టెక్ సంస్థల సంస్కృతిని పెంపొందించడానికి సహకరిస్తోందని అన్నారు. ఈ చొరవ రాష్ట్రాన్ని ఆవిష్కరణలకు ప్రధాన గమ్యస్థానంగా మార్చడం, గ్రామీణ ఆవిష్కర్తలను ప్రపంచ స్థాయి మార్గదర్శకత్వం మరియు మార్కెట్లతో అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. కొత్త విస్తరణ కేంద్రాలు విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ మార్గదర్శకత్వంలో పనిచేస్తాయని, హై-ఎండ్ స్కిల్లింగ్, సిమ్యులేటర్లు మరియు వర్చువల్ తరగతి గదులలో శిక్షణ అందించటం జరుగుతుందని మంత్రి తెలిపారు.


IN THE COURT OF
VII CIVIL JUDGE (SENIOR DIVISION)
AT VIJAYAWADA
O.S. 154/2023

Between :
Gurrala Veera Bhadra Rao --------Plaintiff
AND
Gurrala Pandu Ranga Rao --------Defendant

To.
**D-12**
Gurrala Mohan Krishna
S/o Late Panduranga Rao
Aged 53 years,
R/o. H.No.1-11, Mohan Nagar,
Nagool Road, Kothapet,
Saroor Nagar Post,
Hyderabad - 35
**D-15**
Seethala Venkata Krishna,
S/o Dharma Rao,
Sri Durga Battuy Auto Electrical Works, Opp Police Station, Old NH5 Road, Tekkali Srikakulam District.
**D-16**
Seethala Venkateswara Rao
S/o Dharma Rao,
D.No. 3-56, Nakkala Kaluva Gattu, Pinnamaneni Nagar, Mallaipalem, Gudivada.

పైన పేర్కొనబడిన దావాలో మీ హాజరు నిమిత్తం ది.19-12-2025 తేదిన వాయిదా ఉన్నది. ఆ రోజు అనగా ది.19-12-2025, ఉదయం 10.30 నిమిషాలకు మీరు కానీ, మీ ప్లీడరు గారు కానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేని యెడల కోర్టు వారు మిమ్ములను ఎక్స్‌పార్టీ చేసి తదుపరి విచారణ కొనసాగించెదురు.

By The Orders Of the Court
**P.PRATHAP**
**U.N.S. LAKSHMI NARASA**
Advocates
Vijayawada - 10
Cell : 95056 73939



## వేలంప్రకటన

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E. P. No.76/2023 in O.S.No. 502/2021**

Between :
ఆడిగోపుల సుబ్రహ్మణ్య వరప్రసాద్ ------D. Hr
మరియు
1)మక్కె లక్ష్మీకుమారి 2) మక్కె భావన 3) మక్కె వచన ------J. Drs

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J.Drs యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలోగల యాదిగువ షెడ్యూలు దాఖలాఆస్థిని ది. 05.01.2026న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడు కొన వచ్చును.

**షెడ్యూలు :**

కృష్ణా జిల్లా, బందరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా,మచిలీపట్నం మున్సిపల్ లిమిట్స్ లోని శివగంగ, శారదానగర్, మున్సిపల్ వార్డు నెం. 1,డోర్ నెం. 1/101రుకు చెందిన రూఫ్ డాబా ఇల్లు

**1వ ప్రతి : చ.గ. 127.62 లకు హద్దులు :** తూర్పు: 2వ ప్రతి ఆస్థి -62.1అడుగులు, దక్షిణం:మున్సిపల్ రోడ్డు -18.5అడుగులు, పడమర:గుమ్మడి శ్రీను స్థలం -62.2 అడుగులు, ఉత్తరం:మెండు నాంచారయ్య ఇల్లు, స్థలం అ-18.7అడుగులు. యీ హద్దుల మధ్య చ. గ. 127.62ల ఖాళీ స్థలం అందుగల RCC రూఫ్ బిల్డింగ్ మరియు జింక్ షీట్ షెడ్.

**2వ ప్రతి : చ.గ. 126.35 లకు హద్దులు :** తూర్పు: మేక నాగేశ్వరరావు-62 అడుగులు, దక్షిణం:మున్సిపల్ రోడ్-18.3అడుగులు, పడమర:1వ ప్రతి ఆస్థి-62.1అడుగులు, ఉత్తరం:మెండు నాంచారయ్య కు చెందిన ఇల్లు, స్థలం-18.5అడుగులు. యీ హద్దుల మధ్య చ. గ. 126.35ల ఖాళీ స్థలం అందుగల యాస్ బెస్టాస్ షీట్ షెడ్

D.Hr కిమ్మత్తు :రూ.2,79,900/-
అమీనా కిమ్మత్తు : రూ. 15,50,000/-,
రిజిస్ట్రారు వారి కిమ్మత్తు: రూ.5,70,000/-
**(శ్రీ కోర్టు వారి యుత్తర్వుల ప్రకారం)**
**వేలం తేదీ. 05-01-2026**

**S. S. S.సాయిబాబు**
**D. Hr తరపున అడ్వకేట్, మచిలీపట్నం**


## కూలడానికి సిద్ధంగా మెగా ఇంజనీరింగ్ ప్రహరీ గోడ

- నిత్యం వందలాది మంది రాకపోకలు.. పెను ప్రమాదం ముప్పు
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం
- ఇంత జరుగుతున్నా పట్టించుకోని మెగా ఇంజనీరింగ్ యాజమాన్యం







**గాజులరామారం, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మెట్కాన్ గూడ రాజీవ్ గాంధీ నగర్ వాసులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. గాజులరామారం సర్కిల్ పరిధిలోని మెట్కాన్ గూడ రాజీవ్ గాంధీ నగర్ లో ఉన్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రహరీ గోడ ప్రస్తుతం ప్రమాదకర స్థితికి చేరుకుంది. మెట్కాన్ గూడ నుంచి సూరారం వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఈ భారీ ప్రహరీ గోడ ఉండటంతో రోజూ ఈ దారి గుండా ప్రయాణించే వందలాది వాహనదారులు, పాదచారులు, స్కూల్ పిల్లలు భయాందోళనల మధ్య రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ గోడ అనేక సంవత్సరాల క్రితం నిర్మించినదిగా స్థానికులు చెబుతున్నారు. కాలం చెల్లిన ఈ గోడ ప్రస్తుతం ఒక వైపుకు వంగిపోయి, పలుచోట్ల పెద్ద పెద్ద పగుళ్లు ఏర్పడి, ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో ఉంది. ముఖ్యంగా వర్షాలు పడుతున్న సమయంలో గోడ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణమైనా ఈ గోడ కూలి పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

**స్థానికుల ఆవేదన..** ఈ విషయంపై పలువురు స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రతిరోజూ తమ పిల్లలు ఇదే దారి గుండా స్కూల్‌కు వెళ్లి వస్తున్నారని, ఉదయం నుంచి రాత్రివరకు నిరంతరం వాహనాల రాకపోకలు ఉండే ఈ రహదారిపై గోడ కూలితే ప్రాణనష్టం తప్పదని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ప్రమాదకరంగా మారిన ఈ ప్రహరీ గోడను ముందే కూల్చివేయాలని లేదా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. అయితే పలుమార్లు ఫిర్యాదులు చేసినా మెగా ఇంజనీరింగ్ యాజమాన్యం గానీ, సంబంధిత అధికారులు గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఉద్యమానికి సిద్ధమవుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా పెన్షనర్ల దినోత్సవ వేడుకలు



**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** పెన్షనర్ల దినోత్సవ వేడుకలు అధ్యక్షుడు కె.పద్మనాభం అధ్యక్షతన స్థానిక పెన్షనర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు పాల్గొన్నారు. ఉద్యోగ జీవితంలో అనేక సమస్యలు ఎదుర్కొన్న పింఛనుదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ గణేష్ బాబు మాట్లాడుతూ సమస్యలు తన దృష్టికి వస్తే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏటీవో అపర్ణ ప్రసంగించారు. గోల్డెన్ జూబ్లీ వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంశాపత్రాలు,జ్ఞాపికలు అందించారు. పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా సీనియర్ పెన్షనుదారులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కోశాధికారి శేషగిరి, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట్రావు, సరోజిని,జగపతి రాజు, సుబ్బారావు, ఇబ్రహీం, ఆదినారాయణ, మాణిక్యం, నరసింహారావు, స్వాతి అధిక సంఖ్యలో పెన్షనర్స్ పాల్గొన్నారు.

## నేను సైతం అంటున్న తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి



**విస్సన్నపేట,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మూడు మరియు నాలుగవ వార్డులలో తెలుగు మహిళ మండల తెలుగుదేశం అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి డ్రైనేజీలను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆమె పని చేశారు. కార్మికుల వద్దన్న నేను సైతం అంటూ ఆమె డ్రైనేజీ పనిలో నిమగ్నమయ్యారు.

## జర్నలిస్ట్ రజనీకాంత్ తండ్రికి అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు



**గుంటూరు, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** హైదరాబాదులో కనుమూసిన టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ వెల్లలచెరువు రజనీకాంత్ తండ్రి సాంబశివరావు (80) భౌతికకాయానికి బుధవారం గుంటూరులో పలు రంగాల ప్రముఖులు, జర్నలిస్టులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. సాంబశివరావు సుదీర్ఘకాలం పి అండ్ టి, బిఎస్ఎన్ఎల్ లలో పలు కార్మిక, ఉద్యోగ సంఘాల ఉద్యమాల్లో ప్రధాన భూమిక పోషించారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్, గల్లా మాధవి, నెడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కుటుంబ సన్నిహితుడు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, సిపిఎం నేతలు వై.వెంకటేశ్వరరావు, ఈదా మాధవరెడ్డి, నేతాజీ, నళినీకాంత్, రమాదేవి, ప్రమీల, జనసేన నేత బోనబోయిన శ్రీనివాసరావు, సిపిఐ నేతలు ముప్పాళ్ళ నాగేశ్వర రావు, జంగాల అజయ్ కుమార్, సహచర జర్నలిస్టులు ఎంబిజి తిలక్, శ్రీనివాస్, రవీంద్ర, గిరి తదితరులు సాంబశివరావు భౌతికకాయాన్ని సందర్శించి, ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## వ్యవసాయ డ్రోన్ ను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ





**మైలవరం,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** కొత్తగుర్రాజుపాలెం గ్రామంలో శ్రీ రైతు మిత్ర సంఘానికి సబ్సిడీ ద్వారా మంజూరైన వ్యవసాయ డ్రోన్ ను వ్యవసాయ అధికారులు అందజేశారు. ఈ వ్యవసాయ డ్రోన్ ను రైతు కామిశెట్టి హనుమంతరావు పొలంలో మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతన్నలకు మేలు చేసేలా సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వడం,ధాన్యం కొనుగోలు,సీసీఐ ద్వారా ప్రత్తి కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలోనే నగదు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను రైతులు సద్వినియోగించు కోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్,జనసేన నాయకులు మేరుగ నాగేశ్వరరావు(నాని),జీ.వీ రవితేజ,ఆకుతోట ఈశ్వర్,కూసుమంచి కిరణ్ కుమార్,టీడీపీ నాయకులు వరికూటి రాము,పరికెల సాంబయ్య,వి ఏ ఏ పవన్, కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## క్రిప్టో కరెన్సీలో గణనీయమైన సంఖ్యలో మహిళా భాగస్వామ్యం

**విజయవాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** క్రిప్టో కరెన్సీలో మహిళల భాగస్వామ్యం గణనీయమైన సంఖ్యలో పెరుగుతుందని కాయిన్ స్విచ్ ప్రతినిధి ఆశిష్ సింఘాల్ తెలిపారు. ఈ మేరకు దేశంలోని ఆర్థిక రంగానికి చెందిన మార్పులు, లాభనష్టాలు, పెట్టుబడులు తదితర అంశాలపై కాయిన్ స్విచ్ వార్షిక నివేదిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న కాయిన్ స్విచ్ తాజాగా తన వార్షిక నివేదిక 2025 ఎడిషన్ ను ప్రకటించిందన్నారు. 2.5 కోట్లకు పైగా వినియోగదారుల నుండి వచ్చిన అభిప్రాయాలను, వారిచ్చిన విలువైన సలహాల ఆధారంగా నివేదిక ఒక ముఖ్యమైన ధోరణిని హైలైట్ చేస్తుందన్నారు. మెట్రోల నుండి భారత్‌కు స్పష్టమైన మార్కెట్ మార్పు కన్పిస్తుందని, ఈ ఏడాది ఎడిషన్ రాష్ట్ర స్థాయిలో ఉన్న సరికొత్త మార్పులను లోతుగా పరిశీలిస్తుందన్నారు . ఆంధ్రప్రదేశ్ లో మహిళలు మరియు పురుషుల ధోరణిలో స్పష్టమైన వైవిధ్యం కన్పిస్తుందని, మహిళా పెట్టుబడిదారులు రాష్ట్రంలో ఒక అద్భుతమైన శక్తిగా ఉద్భవించారని చెప్పారు. మొత్తం క్రిప్టో స్వీకరణలో మహిళలు 59 శాతం వాటాని వారు కలిగి ఉన్నారు. పురుషుల భాగస్వామ్యం (మొత్తం స్వీకరణలో 41 శాతం) నుంచి రాష్ట్రంలో 18 శాతం గా ఉందన్నారు. దీని వలన భారతదేశంలో క్రిప్టో పెట్టుబడిలో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గా నిలిచిందన్నారు. పోర్ట్ ఫోలియో దృక్కోణం నుంచి ఒక్కసారి చూస్తే, ఆంధ్రప్రదేశ్ వైవిధ్యభరితమైన ప్రొఫైల్‌ను ప్రదర్శించిందని, లార్జ్ క్యాప్ ఆస్తులు 33.3 శాతం వద్ద ఉన్నాయి, ఇది భారతదేశంలో లార్జ్-క్యాప్ ఆస్తులకు బలమైన ప్రాధాన్యత అని చెప్పారు. రాష్ట్రం యొక్క మిడ్ క్యాప్ ఆస్తులకు కేటాయింపు 21.0 శాతం మరియు స్మాల్ క్యాప్ 28.5 శాతం వద్ద ఉంది, అయితే బ్లూ చిప్ ఆస్తులు పోర్ట్‌ఫోలియోలో 17.3 శాతం ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు. ఇది రిస్క్ మరియు వృద్ధికి సమతుల్య విధానాన్ని ప్రతిబింబిస్తుంది. "2025 భారతదేశ క్రిప్టో మార్కెట్‌కు స్పష్టమైన పరిపక్వత కలిగిన సంవత్సరం" అని అన్నారు. "పెట్టుబడిదారులు ప్రారంభ ఉత్సాహాన్ని దాటి ముందుకు సాగడం మరియు మరింత సమాచారంతో కూడిన, దృఢ నిశ్చయంతో నిర్ణయాలు తీసుకోవడం మనం చూస్తున్నామని చెప్పారు. మెట్రో నగరాలు బలమైన ఆసక్తిని రేకెత్తిస్తూనే ఉండగా, భారతదేశంలోని నాన్ మెట్రో భౌగోళిక ప్రాంతాలలో దత్తత యొక్క విస్తృత కథ విస్తరిస్తోందని, ఇవి ఇప్పుడు దేశంలోని క్రిప్టో కార్యకలాపాలలో 75 శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయన్నారు. భారతీయ ఈక్విటీ మార్కెట్లలో కూడా అదే ఊపు కనిపిస్తుంది, ఇక్కడ నాన్ మెట్రోలు పెరుగుతూనే ఉన్నాయి మరియు తదుపరి మిలియన్ పెట్టుబడిదారులను అందించడానికి సిద్ధంగా ఉన్నాయి." అని అన్నారు. ఇక జాతీయ స్థాయిలో, టైర్ 2 నగరాలు వినియోగదారుల బేస్‌లో 32.2 శాతం వాటాను కలిగి ఉండగా, టైర్ 3, టైర్ 4 నగరాలు 43.4 శాతం వాటాను అందించాయని, ఇది భారతదేశ క్రిప్టో కార్యకలాపాలలో ఎక్కువ భాగం ఇప్పుడు మెట్రోలకు మించి విస్తరిస్తోందని సూచిస్తుందన్నారు. మొత్తం పెట్టుబడులలో 13.0 శాతం తో ఉత్తరప్రదేశ్ అతిపెద్ద సహకారిగా ఉద్భవించిందని, మహారాష్ట్ర 12.1 శాతం మరియు కర్ణాటక 7.9 శాతం దగ్గరగా ఉన్నాయన్నారు. బీహార్ వృద్ధి ఆధారిత పోర్ట్ ఫోలియోల నుండి ఆంధ్రప్రదేశ్‌లో మహిళా పెట్టుబడిదారుల అధిక వాటా వరకు, 2025 భౌగోళికంగా పంపిణీ చేయబడిన మరియు జనాభాపరంగా వైవిధ్యమైన క్రిప్టో పర్యావరణ వ్యవస్థను ప్రతిబింబిస్తుందని, ఇది భారతదేశంలోని విస్తృత పెట్టుబడి జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పారు.

## టౌన్ హాల్ సేవలు-శ్లాఘనీయం : వనమాడి



**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ లో టౌన్ హాల్ చేస్తున్న సేవలు శ్లాఘనీయమని కాకినాడ అర్బన్ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తనయుడు వనమాడి మోహన్ అన్నారు .బుధవారం ఉదయం స్థానిక లిటరరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో( టౌన్ హాల్) సుమారు లక్ష యాభై వేలు విలువచేసే షోలాపూర్ దుప్పట్లను 500 మందికి వనమాడి మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ టౌన్ హాల్ కమిటీ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నారని టౌన్ హాల్ కమిటీ సభ్యులను ప్రశంసించారు. చలికాలంలో పేదలకు అవసరమైన షోలాపూర్ దుప్పట్లను పంపిణీ చేసే అవకాశం నాకు కలగజేసినందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. సభ్యుల ఆరోగ్య సంరక్షణతో పాటు సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టడమే కాక విద్యాభివృద్ధికి స్కాలర్షిప్ రూపంలో కమిటీ సహాయం చేయడం గొప్ప విషయం గా వనమాడి మోహన్ కొనియాడారు. కమిటీ అధ్యక్షులు వివిఎన్ సత్యనారాయణ (ఆనంద్) కార్యదర్శి వివి సుబ్రహ్మణ్యేశ్వర రావు (మాస్టర్) ఉపాధ్యక్షులు డివిఎన్ రాజుల స్వీయ పర్యవేక్షణలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యదర్శి మాస్టర్ మాట్లాడుతూ పేదలకు దుపట్ల పంపిణీ కార్యక్రమానికి కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అందించాలని వారందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. టౌన్ హాల్ కమిటీ ఏ సేవా కార్యక్రమం చేపట్టిన తమ వంతు సహకారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని మాస్టర్ అన్నారు. అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ త్వరలో టౌన్ హాల్ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించదల్చామని చెప్పారు. దుప్పట్లతోపాటు పళ్ళు బిస్కెట్లు ను కూడా కలిపి అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమాల్లో జీవి రఘునాథ్ , టౌన్ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు బామిరెడ్డి ,పైడా శంకర్రావు, సిమకుర్తి బైరవమూర్తి, ఎల్ లక్ష్మణ్ రావు, బీఎస్ కృష్ణ, భగవాన్ ,గొల్ల బాబు తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ షర్మిల పుట్టినరోజు వేడుకలు

**తిరువూరు,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి గారి 52వ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమె ఏ ఆశయంతో అయితే రాజకీయ ఆరంగేట్రం చేసినారో ,ఆ ఆశయసాధన కోసం తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి అడుగుజాడల్లో నడిచి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని,ఆమెకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయుష్ ప్రసాదించాలని తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు మాట్లాడుతూ తెలిపినారు, అదేవిధంగా తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ షర్మిలా రెడ్డి గారికి బర్తడే శుభాకాంక్షలు తో పాటుగా కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న అమిత్ షా, మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం జాతిపిత మహాత్మా గాంధీ పేరును మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి తొలగించటాన్ని తిరువూరు మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తూ ,ఏదైతే ఉపాధి హామీ పథకానికి ఉన్నటువంటి మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి బిల్లు తీసుకు వస్తున్నారో, ఆ బిల్లును తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, జాతిపిత మహాత్మా గాంధీ పేరు ఉచ్చరించడానికి బిజెపి ఇష్టపడటం లేదంటే జాతిపిత మహాత్మా గాంధీ ఎడల వారికున్న ద్వేషభావం ఏ పాటిదో అర్థమవుతుందని విమర్శించారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం ఏ విధమైన మనీ లాండరింగ్, నిధుల దుర్వినియోగం



లేక పోయినప్పటికి ని శ్రీమతి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లను ఇబ్బంది పెట్టాలని, రాజకీయంగా అప్రతిష్టపాలు చేయాలనే దురుద్దేశంతో వారిపై ఈ.డి.ని ప్రయోగించి అక్రమ కేసులు పెట్టించగా వాటిని ఢిల్లీ కోర్టు కొట్టివేయటాన్ని తిరువూరు మండల, పట్టణ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ తరుపున హర్షం వ్యక్తం చేస్తూ, న్యాయం ధర్మం ఎప్పుడు గెలుస్తుందని, అధర్మం, అన్యాయం కొంత కాలమే పనిచేస్తుందని, న్యాయమే గెలిచిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో తిరువూరు పట్టణ అధ్యక్షులు జీవన్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొత్త గుండ్ల గోపాలకృష్ణ,పల్నాటి సత్యనారాయణ, చావల రంగయ్య, ఇజ్జాడ జగన్నాథం, పగుట్ల చంద్రయ్య, డాక్టర్ బెంజిమెన్, గంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## రామానుజన్ జాతీయస్థాయి మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలో ఆదిత్య విద్యార్థుల ప్రభంజనం



**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** నేడు ప్రకటించిన రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షా ఫలితాలలో ఆదిత్య హైస్కూల్ గంగరాజునగర్ విద్యార్థులు జాతీయ స్థాయిలో షేక్ అబ్దుల్ షాహుల్ నవాజ్ (7వ తరగతి) 1వ ర్యాంకును, ధైర్య సుమిత్ రామ (9వ తరగతి) 1వ ర్యాంకును సాధించారు. జిల్లాస్థాయిలో అన్నమదేవర అభిరామ్ (6వ తరగతి) 1వ ర్యాంకును,మోతూరి క్రిమ్సన్ (8వ తరగతి) 2వ ర్యాంకును, గుడివాడ వెంకట శివరామ అఖిలేష్ (9వ తరగతి) 1వ ర్యాంకును, దంగేటి రోహిత్ బాబు (10వ తరగతి) 2వ ర్యాంకును సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ జె.మొయినా తెలిపారు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, విజయానికి కారకులైన ఉపాధ్యాయులను ఆదిత్య సంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అభినందించారు.

## ఈనెల 21న పల్స్ పోలియో

**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 21 ఆదివారం పోలియో దినం నిర్వహణపై డీఆర్వో వెంకటరావు, వైద్య ఆరోగ్యం, పాఠశాల విద్య, ఐసీడీఎస్, మున్సిపల్ కార్పొరేషన్, మెప్మా, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ జె నరసింహ నాయక్ జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం సజావుగా జరిగేందుకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపడుతున్న కార్యకలాపాలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ పోలియోను అంతమొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఈనెల డిసెంబరు 21న తలపెట్టిన పల్స్ పోలియో కార్యక్రమం కాకినాడ జిల్లాలో విజయవంతం అయ్యేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఇందుకు దుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. డిసెంబర్ 21, ఆదివారం పోలియో బూతులతో పాటు, సోమ, మంగళ రెండు రోజులు పాటు ప్రతి ఇంటిని విజిట్ చేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 0-5 సంవత్సరాలలోపు ఉన్న సుమారు 1.94 లక్షల చిన్నారుల కోసం 1,332 పోలియో బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 61 మొబైల్ టీమ్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని,130 రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం జిల్లాలో సజావుగా జరిగేందుకు వైద్య ఆరోగ్యశాఖ నుంచి 1,302 పారామెడికల్ స్టాఫ్ను, 1442 మంది ఆశా వర్కర్లను, 1968 మంది అంగన్వాడీ సిబ్బందిని, 656 మంది ఉపాధ్యాయులు నర్సింగ్ స్టూడెంట్స్, ఇతర వాలంటీర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని డిఆర్ఓ తెలిపారు. ప్రాముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాలు, నూతనంగా ఏర్పడిన హౌసింగ్ కాలనీలు, మత్స్యకార ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి 0-5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో రెండు చుక్కలు వేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రాల్లో మైక్ అనౌన్స్మెంట్, గ్రామస్థాయిలో టామ్ టామ్ ద్వారా పోలియో కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పోలియో బూత్ల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా బందోబస్తు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పాఠశాల



విద్యార్థులతో గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఐసీడీఎస్, పంచాయితీ, మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్తు, డీఆర్డీఏ, మెప్మా, దేవాదాయ, డీసీహెచ్ఎస్ శాఖల అధికారులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిపెట్టి, తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని డీఆర్వో అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన అధికారులతో పల్స్ పోలియో కార్యక్రమంపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డబ్ల్యూహెచ్ఓ ఎస్ఎంవో జాన్ జుబే జాషువా, ఎస్బి డీఎస్పీ సత్యనారాయణ, డీఐవో సుబ్బరాజు, ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి, ఎంహెచ్ఓ పృథ్వీ చరణ్, సామర్లకోట, పెద్దాపురం మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21 న రామచంద్రపురంలో విద్యార్థుల కోసం "గ్రీవెన్స్ సెల్"

### మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి



**రామచంద్రపురం,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు, విద్యను పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు దిశా నిర్దేశం, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీకారం చుట్టారు. ఈనెల 21న ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు రామచంద్రపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా "విద్యార్థుల మెగా గ్రీవెన్స్ " కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా,పీజీ ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యను పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఈ స్టూడెంట్స్ మెగా గ్రీవెన్స్ ఒక దారి చూపనుంది. విద్యారంగంలో కీలకమైన పెను మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చి, రాష్ట్ర విద్యారంగంలో పెను మార్పులు తీసుకొచ్చి, రూపురేఖలు మార్చే దిశగా రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారు. అదే స్ఫూర్తితో రామచంద్రపురం నియోజకవర్గాన్ని ఆదర్శ విద్యా నిలయంగా మార్చి, ఉద్యోగాల విప్లవం తెచ్చే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మంత్రి సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడిసిన్, డిప్లొమా, ఐటిఐ చదువులు చదువుతున్న విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకొని ఉద్యోగ అవకాశాల కోసం నిరీక్షిస్తున్న నిరుద్యోగులు మీరు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలకు ఈ మెగా గ్రీవెన్స్ నందు పరిష్కారం లభించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఏపీ ఎడ్యుకేషన్ మోడల్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంత్రి సుభాష్ కోరారు.

## మాజీ సర్పంచ్ హనుమంతురావును పరామర్శించిన గునుకుల





**కృత్తివెన్ను,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** చినగొల్లపాలెం గ్రామం లో మాజీ సర్పంచ్ కొప్పినేటి హనుమంతురావు,పులపర్తి ఉదయ్ భాస్కరావు, (బుజ్జయ్య),కరింశెట్టి సత్యనారాయణ పరామర్శించిన ప్రముఖ వ్యాపార పారిశ్రామిక వేత్త గునుకుల పుల్లయ్య వారి ఆరోగ్య యోగ క్షేమలు అడిగి తెలుసుసుకున్నారు వీరి వెంట మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ బాపూజీ (బాబ్జీ)గునుకుల మురళి,కరింశెట్టి చిన్నారి,తెలగంశెట్టి రాజబాబు,పొన్నమండ చిన్న,ఆలపాటి వాసు,పువ్వాడ సాయిబాబు, పులపర్తి శేషు,బొర్రా తాతయ్య,తెలగంశెట్టి శ్రీను బాబు, నల్లగంగుల రత్నా రాజుతదితరులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తోంది - కొండపర్వ



**విస్సన్నపేట,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ టిప్పుసుల్తాన్ తో పాటు రైతులు పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి ఆయన మాట్లాడుతూ రైతులందరూ రబీ సీజన్ లో తాము సాగు చేసిన పంటలను ఆ గ్రామ సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రం నందు ఈ-పంట యాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సీజన్ నందు సాగు చేసిన వరి మొక్కజొన్న పంటల బీమా కొరకు ఎకరానికి 126 రూపాయలు చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్ నందు నమోదు చేయించుకోవాలని ఆయన తెలియచేశారు. మొక్కజొన్న పంటలో సస్యరక్షణ గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది విజయ దివ్య తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17, (వార్తాప్రభ)** : శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎంపిక మంగళవారం సూరారం కాలనీ లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం భవనంలో జరిగింది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాత కార్యవర్గాన్నే కొనసాగిస్తూ అనారోగ్యంతో సంఘ కార్యకలాపాలలో ఉత్సాహంగా పాల్గొనలేక పోతున్న సభ్యుల స్థానంలో సంఘకార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటున్న సభ్యులకు కార్యవర్గంలో స్థానం కల్పించినట్టు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ పరిష్ఠత, విస్తరణ కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా గోగులపాటి కృష్ణమోహన్, ప్రధాన సలహా దారునిగా సర్వేపల్లి రమేష్ కుమార్, గౌరవ సలహా దారులుగా రామదాసు పరశురామ శర్మ, హనుమంతరాయ శర్మ, ఉపాధ్యక్షులుగా శ్రీరామశర్మ చక్రధారి, గడ్డం రాంబాబు, ప్రధానకార్యదర్శిగా నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శులుగా పురోహితుల హరిరాఘవేంద్ర శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు, ప్రచార కార్యదర్శులుగా రాచపూడి ప్రభాకర్ శర్మ, కోడూరి జగదీష్ శర్మ, కోశాధికారిగా రుద్రావఝల సంజీవరావు, ప్రాంతీయ కార్యదర్శులుగా వెంకటేశం గారి రాధాకృష్ణ, రామడుగు రామకృష్ణ శాస్త్రి, అచ్యుతుని ఫణీంద్ర, కనుపర్తి సాయిరాం, కార్యవర్గ సభ్యులుగా దుర్గా నాగమోహన్ ఆదూరి, శివభాస్కర్, గీర్లపల్లి సాయి భరత్ రామ్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, మహిళా కార్యవర్గ సభ్యురాళ్ళుగా నండూరి మాలతి, రుద్రావఝ్ఝల సుబ్బలక్ష్మి, సింహాచలం గీత, గడ్డం రుచిత, పుట్రేవు హైమ, రాచపూడి శ్రావణి, బండి సూర్య సుందరి, గంటి సునీతలను ఏకగ్రీవంగా ఎన్నికచేసినట్లు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పేరుమార్పుపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17, (వార్తాప్రభ)** : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చాలని తీసుకున్న నిర్ణయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం సూరారం కాలనీ బస్‌స్టాప్ పరిధిలోని మహాత్మా గాంధీ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ…"గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ పేరు మీద ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని పేరుమార్చడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకుచితత్వానికి నిదర్శనమని. పేరు మార్చడమే కాకుండా కూలీలకు కనీస వేతనాలు పెంచడం, పని దినాలు100 నుంచి 200కి పెంచడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి" అని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దేశ చరిత్రను మార్చే ప్రయత్నంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, ఇటువంటి నిర్ణయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సోమ్మన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నాగి రెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, హరి కిరణ్, ,కరణ్, గఫ్ఫార్ , రాంచందర్, రాజు హరి,నరేందర్, యూసఫ్, హేమ తులసి, శైలజ, రేఖ , ప్రసన్న, అర్చన, రమ్య, సంతోషి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఎండి జాకీర్, నరేందర్ రెడ్డి, నర్సింహా , చందు, బుచ్చి రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో మరింత ప్రభావవంతంగా పని చేయాలి

### తెలంగాణ అగ్రసేన్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



హైదరాబాద్ **డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** భవిష్యత్తులో మరింత ప్రభావవంతంగా పని చేయాలని తెలంగాణ అగ్రసేన్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా కోరారు. అగ్రసేన్ బయోడేటా కమిటీ సమావేశం అగ్రసేన్ సమాజ్ మలక్‌పేట్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ అగ్రసేన్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ముఖ్య అతిథిగా, జోన్ కోఆర్డినేటర్ మహేంద్ర కుమార్ అగర్వాల్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అగ్రసేన్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా తన ప్రసంగంలో అగ్రసేన్ బయోడేటా కమిటీ చేస్తున్న సామాజిక సేవను ప్రశంసించారు. సమావేశంలో ప్రసంగించిన పంకజ్ కుమార్ సంఘి, వధూవరుల తల్లిదండ్రులు తమ పిల్లల బయోడేటాను కమిటీకి సమర్పించాలని కోరారు. కమిటీ చైర్మన్ దుర్గా ప్రసాద్ బన్సాల్ కమిటీ కార్యకలాపాలను హైలైట్ చేసి సభ్యుల సహకారాన్ని ప్రశంసించారు. ఈ సమావేశానికి సంఘంలోని అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. బయోడేటా కమిటీ ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు దుర్గాప్రసాద్ బన్సాల్, సురేష్ పట్వారీ, మహావీర్ ప్రసాద్ అగర్వాల్, పంకజ్ కుమార్ సంఘీ, లజపత్ రాయ్ గుప్తా, అశోక్ అగర్వాల్, ప్రదీప్ బన్సాల్, శైలేష్ అగర్వాల్, సత్యనారాయణ మోడీ, సురేష్ గోయల్, దినేష్ గోయల్, సతీష్ బన్సల్, హర్ష్ రవి బన్సల్, సంతోష్ బన్సల్, సంతోష్ బన్సల్, శివరాజ్, సంతోష్ బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులను కేటాయిస్తున్నాం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 17 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలో డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సుమారు రూ.1 కోటి పైచిలుకు రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ.. ప్రజలతో మమేకమై పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజీఎం నరేందర్,వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్,డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,అధ్యక్షులు వీరేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డు మెంబర్ రామ్ బాబు,వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు,కొయ్యడ లక్ష్మణ్ యాదవ్,లింగ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు చాంద్ పాషా,హుస్సేన్,కుమార్,యోగి, ఎల్లయ్య,సునీల్,సుబ్బు,సిద్ధూ, శీను,నర్సింహా,కొండల్ రావు, మోహన్ మల్లేష్,జిహెచ్ఎంసీ సిబ్బంది మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు అనంతం

### చలి తీవ్రత దృష్ట్యా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 17 (వార్తాప్రభ)**మియాపూర్ డివిజన్ జేపీ నగర్ కాలనీ కమాన్ వద్ద, రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని,జిహెచ్ఎంసి కార్మికుల కోసం సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దుప్పట్లను బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది,రోజు పొద్దున్న లేచి నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తూ,వారి సేవలకు గౌరవానివ్వడం,అండగా నిలవడమే మన కర్తవ్యమని గుర్తుచేస్తూ వారికి అండగా నిలుస్తూ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన గణేష్ ముదిరాజ్ ని అభినందించారు,మన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మన నాయకులు ,కార్యకర్తలు వారికి సాధ్యమైనంత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపుని చ్చారు ,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాణిక్ రావు,మాజీ కన్వీనర్ రాఘవేంద్ర రావు,డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్,శ్రీనివాస్, వినోద్ యాదవ్, విజయేందర్,నాగులు, శివారెడ్డి,రాము, బాబు,భాష శివా,మల్లేష్ శివరాజ్,సోనూ,రవీందర్, శ్రీధర్,రాహుల్,కాలనీ వాసులు సుమన్,మహేష్,మరియు జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, ఆరోగ్యం అలంకరణ ల మేళవింపే "ముగ్గులు"



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 17 (వార్తాప్రభ):**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంక్షేమ కేంద్రం ఆవరణలో జరిగిన ముగ్గుల పోటీలలోవిజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు,సి ఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వి.చెన్నకేశవ రావు మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక శ్రమతో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యభట్ల కల్పన జడ్జీగా వ్యవహరించారు. ఈ పోటీలలో 75 మంది విద్యార్థినులు,మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు వి.లలిత,వంక లక్ష్మి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో బహుళ ప్రయోజన ఆరోగ్య శిబిరం






**మల్కాజిగిరి : డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డీజిల్ లోకో షెడ్ ఉద్యోగుల కోసం మౌలాలి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో బహుళ ప్రయోజన ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో నివారణాత్మక ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించడం, ఆరోగ్య అవగాహన కల్పించడం ఈ శిబిరం యొక్క ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ కార్యక్రమం గౌరవ అతిథులైన సంతోష్ కుమార్ వర్మ/డివిజనల్ రైల్వే మేనేజర్/హైదరాబాద్ డివిజన్, డి.ఎస్. రామారావు, డా. ఎన్.బి.వి.కె. సాయి, కార్డియాలజిస్ట్/సెంట్రల్ హాస్పిటల్, లాలాగూడ, డా. చి. పద్మ, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, సునీల్ కుమార్, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ డీజిల్ లోకో షెడ్, మౌలాలిబీ డా. వి. శారద, అసిస్టెంట్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ మౌలాలి చేత సంప్రదాయ దీప ప్రజ్వలనతో ప్రారంభమైంది. డా. ఎన్.బి.వి.కె. సాయి, కార్డియాలజిస్ట్ గుండె సంబంధిత సమస్యలు, జీవనశైలి వ్యాధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. గుండె ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, నివారణ చర్యలపై ఉద్యోగులకు అవగాహన కల్పించడం ఈ సదస్సు యొక్క ఉద్దేశ్యం. రైల్వే లబ్ధిదారుల కోసం నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ద్వారా మొత్తం 153 మంది ఉద్యోగులు ఈ బహుళ ప్రయోజన ఆరోగ్య శిబిరం ద్వారా లబ్ధి పొందారు. ఆరోగ్య పరీక్షలలో %జుజ+, 2ణ% ఎకో, ట్రెడ్‌మిల్ టెస్ట్, గైనకాలజికల్ పరీక్షలు, పాప్ స్మియర్, చర్మ రంగు మార్పులు, ముండ్లు (ఆక్నీ), కంటిశుక్లం/రెండు కళ్ల పరీక్ష , తీవ్రమైన నాన్-ప్రోలిఫరేటివ్ డయాబెటిక్ రెటినోపతి పరీక్షలు ఉన్నాయి. ఈ శిబిరంలో కొత్తగా గుర్తించిన కేసులలో డయాబెటిస్ మెలిటస్ , హైపర్‌టెన్షన్ ఉన్నాయి. ఈ బహుళ ప్రయోజన ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న నిపుణ వైద్యుల బృందంలో డా. వినీతా/గైనకాలజిస్ట్ డా. సాక్షి/డెర్మటాలజిస్ట్, డాక్టర్ అంజలి/ఆఫ్తాల్మాలజిస్ట్‌బీ డా. రాజు నాయక్/జనరల్ మెడిసిన్‌బీ డా. వెంకటేష్/కార్డియాలజిస్ట్ ఉన్నారు. సంక్రమణ కాని వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒకే వేదికపై సమగ్ర ఆరోగ్య సేవలు అందించినందుకు పాల్గొన్నవారు నిర్వాహకుల ప్రయత్నాలను ప్రశంసించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ బహుళ ప్రయోజన ఆరోగ్య శిబిరం అన్ని విభాగాల నుండి ఉత్సాహభరితమైన పాల్గొనడంతో సానుకూల స్పందనతో విజయవంతంగా ముగిసింది.

# ఆశా వర్కర్లపై పనిభారం, వేధింపులు ఆపాలి

**మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆశా వర్కర్లతో పారితోషికం లేకుండా ఆన్‌లైన్ పనులు చేయించడాన్ని తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఆశాలకు సంబంధం లేని ఎన్సీడి, టిబి వంటి ఆన్‌లైన్ ఎంట్రీలను సెల్‌ఫోన్‌లలో చేయించడంవల్ల మెడ, తల, కళ్ల నొప్పులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని యూనియన్ నేతలు పేర్కొన్నారు. బాలనగర్ పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఏడుగురు ఆశా వర్కర్లకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, ఆశాలపై జరుగుతున్న వేధింపులు, బెదిరింపులు ఆపాలని కోరారు. రోజుకు ఎనిమిది గంటలు పని చేయిస్తున్నప్పటికీ నెల జీతం ఇవ్వకుండా, కొన్ని కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం అటెండెన్స్‌తో పాటు ఆన్‌లైన్ లొకేషన్ విధించడం అన్యాయమని విమర్శించారు. నెలకు ఆరు ఏఎన్సీలు తేవాలనే లక్ష్యాలతో ఆశాలపై ఒత్తిడి పెంచడం వల్ల పనితీరు మూల్యాంకన సమయంలో అవమానాలు, వేతన కోతలు జరుగుతున్నాయని తెలిపారు

# హైదరాబాద్

## బిజెపి యూత్ నాయకుడు కార్తీక్ అనుచరులతో కలిసి బి.అర్.ఎస్. చేరిక




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 17 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ లో అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి,సంగారెడ్డి తో కలిసి మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ కార్తీక్ మరియు వారి అనుచరులతో సుమారు 50 మంది బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన సందర్భంగా వారిని అభినందిస్తూ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరటానికి యువత ముందుకు వస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని, రాబోయే కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో చారి,రాము,అన్వర్,శివ,నాగ్ రాజ్,బల్ రాజ్,సాయి,బాబు ,శ్రీను,చిన్న, పవన్, అనంత రెడ్డి,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ ను నాలుగు డివిజన్లుగా ఏర్పాటు చేయాలి.

### జవహర్ నగర్ కార్పొరేట్ సీట్లను బీసీలకే కేటాయించాలి. మారోజు సోమాచారి.




**జవహర్ నగర్, డిసెంబర్ 17:(వార్తా ప్రభ)** గ్రేటర్ హైదరాబాద్ సికింద్రాబాద్ జోన్ లోని జవహర్ నగర్ సర్కిల్లో జవహర్ నగర్లో రెండు లక్షల పైచిలుకు జనాభా నివసిస్తుంటే జిహెచ్ఎంసిల కలుపుతూ కేవలం రెండు డివిజన్ లుగా చేయడంపై నిరసిస్తూ జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ నూ జవహర్ బీసీల ఐక్యవేదిక బీసీ జేఏసీ కార్యవర్గం కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బీసీ జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి మాట్లాడుతూ అగ్రకులాల కుట్రలో భాగంగానే విస్తీర్ణంలోనూ జనాభాలో ను ఎక్కువగా ఉండే జవహర్ నగర్ నూ కేవలం రెండు డివిజన్ లూగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రెండు డివిజన్ లనూ నాలుగు డివిజన్లకు పెంచాలని , ఇప్పుడు నివసిస్తున్న ఉన్న జనాభా ను పరిగణలోకి తీసుకొని జనాభా ప్రాతిపదికన కార్పొరేట్ సీట్లను బీసీలకేకేటాయించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, లలిత యాదవ్,బిసి.జేఏసీసల హాదారులుకారింగుల రాజు, కొండల్ ముదిరాజ్ , రంగుల శంకర్ , కోటేష్ గౌడ్ ,టిఆర్ఎస్ నాయకులు బండ కింది ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచ్ నరసింహ బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి శనిగరం నరసింహ, కోశాధికారి రేగోటి సురేష్ , శివాజీ నగర్ పద్మశాలి అధ్యక్షులు సత్యనారాయణ, బీసీ జేఏసీ కార్యదర్శి ఆంజనేయులు చారి,బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏసుక్రీస్తు మినీ జన్మదిన వేడుకలు

### క్రీస్తు సిలువ సహవాస సంఘం(సి సి ఎఫ్) ఆధ్వర్యంలో





**దంతాలపల్లి డిసెంబర్ 17(వార్తా ప్రభ)**మండలం లోని వేములపల్లి గ్రామంలో, క్రీస్తు సిలువ సహవాస సంఘం బిషప్ ఎలిషా బాబు, సూచనల మేరకు గ్రామంలో ఏసుక్రీస్తు ప్రభులవారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్ జోసెఫ్ మరియు పాత్రికేయులు సంఘ విశ్వాసులు పంతం విజయేందర్(జాషువా) పాల్గొని వారు మాట్లాడుతూ,ఏసుక్రీస్తు ప్రభువు భూమి పై జన్మించి ప్రజల పాప నిమిత్తమై అనేక రకాలుగా రోమన్ సామ్రాజ్య అధికారతో చిత్రించలకు గురి అయి సిలువపై మరణం పొంది మళ్లీ సజీవుడుగా లేచిన గొప్ప దేవుడు యేసు క్రీస్తు ప్రభువు వారిని వారు అన్నారు డిసెంబర్ 25 ఆయన జన్మదిన వేడుకలను వేములపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు విశ్వాసులు గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అంతేకాకుండా కేకును కట్ చేసి ప్రజలకు జన్మదిన వేడుకలను తెలియపరుస్తూ సువార్తను ప్రకటించి యేసు క్రీస్తు ద్వారానే నిత్యజీవము ఉందని ప్రతి ఒక్కరు కూడా దేవుడు నమ్ముకొని పరలోకం చేరుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుమ్మడవెల్లి పర్శయ్య, పంతం వెంకట వీరయ్య, గుమ్మడవెల్లి లక్ష్మణ్, మంగి ఇద్దయా, గుమ్మడవెల్లి రామయ్య, వెంకన్న శ్రీను ఎల్లయ్య మరియుమరియు, మేరీ ఎఫ్సీబా, గ్రామ యువకులంతా పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీకి లేట్ గానైనా మ్యాటర్ అర్థం అవుతోందా ?

లేట్ గా అయినా లేటెస్ట్ గా అని ఒక సినిమాలో డైలాగ్ ఉంది. కానీ వైసీపీ చేసే రాజకీయాల విషయంలో లేట్ గానే అంటే ఒక జీవిత కాలం లేట్ గానే చూడాలని అంటున్నారు. రాజకీయాలు అన్నవి డైనమిక్ గా ఉంటాయి. ఇపుడు సోషల్ మీడియా యుగం సాగుతోంది. దాంతో ప్రతీ సెకనూ కీలకమే. పూర్తి అలెర్ట్ గా ఉంటూ దేనికైనా స్పందించాలి. ఏ విషయంలో అయినా వెంటనే తేల్చేసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం ఇంకా రోటీన్ పాలిటిక్స్ చేస్తోంది అన్న భావన ఉంది. పైగా జనాలకు అన్నీ తెలుసు అని దేవుడు చూసుకుంటాడు అన్న ఫిలాసఫీని దాటి ముందుకు రావడం లేదు అని అంటున్నారు ఏ విషయం అయినా జనాలకు విడమరచి చెప్పాల్సిందే. ఒకటికి పది కాదు వందసార్లు చెప్పాల్సిందే. ఈ విషయంలో చంద్రబాబు చేస్తున్నది కరెక్ట్ అని అంతా అంటారు. ఆయన చెప్పినదే పదే పదే చెబుతారు అని అంటారు కానీ అది చాలా అవసరం నేటి రాజకీయానికి అని ఎక్కువ మంది అభిప్రాయపడతారు బాబు చెప్పేది ఎపుడూ విన్న వారి గురించి కాదు వినని వారి గురించే. ఒకసారి చెబితే కొందరికే రీచ్ అవుతుంది. వంద సార్లు చెబితే అందరికీ అది చేరుతుంది. ఇదే బాబు మార్క్ సూత్రం. వైసీపీకి ఇంకా అలవడని రాజకీయ చిత్రం. వైసీపీ నిర్ణయాలు కూడా చాలా లేట్ గా ఉంటాయి. పార్టీకి నష్టం జరుగ్తుంది అంటే టీడీపీ తక్షణం రియాక్ట్ అవుతుంది. వైసీపీ విషయంలో అలా ఉండదని అంటారు చాలా మంది నేతలు అధికారంలో ఉన్నపుడూ ఇపుడూ కూడా నోరు చేసుకుంటూ ఉన్నారు. అయితే వారి విషయంలో వైసీపీ ఎపుడూ జనాలకే వదిలేసి సైలెంట్ గానే చూస్తుంది అని అంటారు. అలా చాలా విధాలుగా నష్టాలు జరిగాయని, నిందలు నిజాలు అయ్యాయని తాము ఎంతో నష్టపోయామని వైసీపీ ఇప్పటికి గ్రహించింది అని అంటున్నారు. : ఇక బోరుగడ్డ అనిల్ కుమార్ అన్న అతను వైసీపీ మనిషిగానే చలామణీ అయ్యాడు. అతను సామాజిక మాధ్యమాలలో అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ ఆనాటి విపక్షాలను నేతలను గట్టిగా టార్గెట్ చేశాడు. అత్యంత జుగుప్సాకరంగా ఆయన పెట్టే పోస్టులు ఉన్నా కూడా వైసీపీ అయితే పట్టించుకోలేదు అని విమర్శలు ఉన్నాయి. పైగా తాను వైసీపీ మనిషిగా ఆయన ప్రొజెక్ట్ చేసుకుంటూంటే వైసీపీ మాత్రం ఏ విధంగానూ రియాక్ట్ కాలేదు, ఇన్నాళ్ళకు ఇపుడు తాపీగా ఆయన మా పార్టీ కాదు అని స్టేట్మెంట్ ఇచ్చింది. అదే అప్పట్లోనే ఇచ్చి ఉంటే ఆయన ప్రకటనల వల్ల వచ్చిన నెగిటివిటీ పార్టీకి అంటి ఉండేది కాదు కదా అన్నది కూడా చర్చగా ఉంది. దువ్వాడ మీద కూడా : శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ వైసీపీ నుంచి సస్పెండ్ అయిన నేత దువ్వాడ శ్రీనివాస్ విషయంలో కూడా చాలా లేట్ గానే పార్టీ రియాక్ట్ అయి సస్పెండ్ వేటు వేసింది అన్న చర్చ ఉంది. ఆయన వ్యక్తిగత వ్యవహారాలు రచ్చగా మారి పార్టీకి ఇబ్బందిగా ఉన్నా చాలా కాలం వరకూ పట్టించుకోలేదని అంటున్నారు. ఇక ఇపుడు కూడా దువ్వాడ తాను పార్టీ మనిషిని అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను టార్గెట్ చేస్తున్న ప్రత్యర్ధులు వైసీపీ ఖాతాలోనే అన్నీ వేస్తున్నారు. దాంతో దువ్వాడ విషయంలో కూడా పార్టీ ఒక కీలకమైన ప్రకటన చేసేందుకు సమాయత్తం అవుతోంది అని అంటున్నారు. ఆయన ఒక్కరని కాదు చాలా మంది నేతల విషయంలో వైసీపీ మా పార్టీ కాదు, మాకు సంబంధం లేదు అని వదిలించుకునేందుకు ఇపుడు రెడీ అవుతోంది అంటున్నారు. మొత్తానికి వైసీపీ ఈ పని చేస్తే కనుక చాలా పెద్ద లిస్ట్ నే ముందుంచుకోవాలేమో అని సెటైర్లు పడుతున్నాయట.

## నగరంలో వాహనదారులకు హెల్మెట్ అవశ్యకతపై వినూత్న కార్యక్రమాలు

**ప్రకాశం బ్యారేజ్ వద్ద హెల్మెట్లు వాడకం పై స్పెషల్ డ్రైవ్**
**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ డిసిపి షిరీన్ బేగం**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్, విజయవాడ పరిధిలో ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ ధారణ యొక్క ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఆలోచనల మేరకు, ట్రాఫిక్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీమతి షేక్ షరీన్ బేగం, ఆధ్వర్యంలో నగరంలో వివిధ ప్రదేశాలలో విస్తృత స్థాయిలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవాడ నగరంలోని ముఖ్య ప్రదేశాలు బి.ఆర్.టి.ఎస్ ఫుడ్ జంక్షన్, బెంజ్ సర్కిల్, రామవరపాడు రింగ్, పీసీఆర్ సెంటర్, ప్రకాశం బ్యారేజ్, అంబేద్కర్ స్టాచ్యూ సెంటర్, దాబాకోట్లు, మహానాడు జంక్షన్, రమేష్ హాస్పిటల్, ఇబ్రహీంపట్నం, చిట్టినగర్ తదితర కీలక కూడళ్లలో కే బి ఎన్ కాలేజ్, కే వి ఎస్ ఆర్ ఫార్మసీ కాలేజ్, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, లయోలా కాలేజ్, నలందా పీజీ కాలేజ్, ఎస్ ఆర్ ఆర్ %ఒ% సి వి ఆర్ గవర్నమెంట్ కాలేజ్, ప్రభాస్ కాలేజ్, ఎస్ఆర్కే కాలేజ్, సిద్ధార్థ కాలేజ్, నలందా కాలేజ్ తదితర కాలేజీలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో హెల్మెట్ ప్రాముఖ్యతను చాటిచెప్పే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ వాహనదారులకు, ప్రజలకు హెల్మెట్ అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం మాట్లాడుతూ...... ఈ ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ లో 200 సిబ్బందితో హెల్మెట్లు వాడకం పై అవగాహన కల్పించడం జరుగుతుంది. మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనం నడిపేటప్పుడు మనకోసం మన కుటుంబం ఒకటి ఉందని బాధ్యతగా వ్యవహరించాలి, ఆక్సిడెంట్ జరిగితే హెల్మెట్ వాడకం వలన తల భాగం సురక్షిత గా ఉంటుంది, హెల్మెట్ పెట్టుకోనీ వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ కొల్లేటి రమేష్ కి, అలాగే కార్యక్రమంలో భాగస్వామ్యమైన సంబంధిత కాలేజీ యాజమాన్యాలకు ట్రాఫిక్ పోలీసుల తరఫున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.




## శాఖధిపతులు అందరూ డ్రోన్లతో పర్యవేక్షించండి

**విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శాఖాధిపతులందరూ డ్రోన్లతో ప్రతిరోజు పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ వినాయకుని గుడి, కెనాల్ రోడ్, కృష్ణవేణి ఘాట్, భవానిపురం, హెచ్ బి కాలనీ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శాఖాధిపతులందరూ ప్రతిరోజు తమ తమ విభాగాలలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తుండాలని, తద్వారా సమస్య పూర్తిస్థాయిలో తెలుసుకోవచ్చని అన్నారు. ముందుగా కృష్ణవేణి ఘాట్ లో పర్యటించి అక్కడున్న వ్యర్థాలను డ్రోన్ తో పరిశీలించి, అధికారులకు ఆ వ్యర్థాలు తొలగించేటట్టు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. కంటికి కనపడే సమస్యల కంటే కంటికి కనపడని సమస్యలను డ్రోన్ లతో పర్యవేక్షించడం ద్వారా పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరించవచ్చని అన్నారు . వన్ టౌన్ వినాయకుని గుడి వద్ద నుండి కెనాల్ రోడ్డులో పర్యటించి అక్కడ పాడైపోయిన మెష్ ను గమనించి, త్వరగా బాగు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. తదుపరి దుర్గా ఘాటు వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించారు. నగర పరిధిలో అన్ని మరుగుదొడ్లు ఎటువంటి మరమ్మతులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటూ ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రాంబే రోడ్ లో హరితాన్ని పెంచి సుందరీకరించాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి చీఫ్ సిటీ ప్లానర్ కె సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, పర్యవేక్షణ ఇంజనీర్ శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాషా నైపుణ్యాలతో ఉత్తమ భవిష్యత్తు

**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 17:(వార్తా ప్రభ ప్రతినిధి)** మాతృభాషలో చక్కటి భావ వ్యక్తీకరణ, రచన నైపుణ్యాలు సాధించడం ద్వారా ఇతర భాషల్లో పట్టు సంపాదించడం తేలిక అవుతుందని, తద్వారా ఉత్తమ భవిష్యత్తు సాధించవచ్చని ప్రముఖ సాహితీవేత్త వాడ్రేవు సుందరరావు అన్నారు. కె.బి.ఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న 'లేఖా రచన, ఉపన్యాస కళ' కార్యశాల (వర్క్ షాప్) బుధవారం ప్రారంభమైంది. ప్రధానవక్తగా పాల్గొన్న సుందరరావు మాట్లాడుతూ మనలోని భావాలను నేర్పుగా, ఓర్పుగా, తేలికగా అవతలి వ్యక్తికి తెలియజేయడం గొప్ప కళ అని, భావ వ్యక్తీకరణ నైపుణ్యాల ద్వారా చదువుకున్న విద్యకు అదనపు విలువ చేకూరుతుందన్నారు. లేఖా రచన ద్వారా భాషా నైపుణ్యాలు పెరుగుతాయని, తక్కువ పదాల్లో ఎక్కువ భావాన్ని వ్యక్తీకరించగలిగే నేర్పు కలుగుతుందన్నారు. అబ్రహాం లింకన్, నెహ్రూ, గాంధీ, రవీంద్రనాథ్ టాగోర్ వంటి ప్రముఖులు రాసిన లేఖలను ఉదాహరణగా చెబుతూ లేఖా రచన ఎలా చెయ్యాలి, చెప్పదలచుకున్న విషయాన్ని ఎలా వ్యక్తీకరించాలి తదితర విషయాలను వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ మాతృభాషలో శ్రవణ, భాషణ నైపుణ్యాలు ప్రతి విద్యార్థికీ ఉత్తమస్థాయిలో ఉండాలనే లక్ష్యంతో కార్యశాల ఏర్పాటుచేసినట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ మాతృభాష ద్వారా గొప్పస్థాయికి చేరుకున్న వ్యక్తుల జీవితచరిత్రలను ఉదాహరణగా చెబుతూ విద్యార్థుల్లో భాషా కౌశలాలు పెంచుకోవటానికి సూచనలు చేసారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ వి.పవన్ కుమార్, ప్రఖ్య రేఖ, డాక్టర్ జె.వి.చలపతిరావు, ఐ.క్యు.ఎ.సి కో ఆర్డినేటర్ షమీమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎగ్జిబిషన్ కు అనుమతి కావాలంటే భద్రతా చర్యలు ఖచ్చితంగా పాటించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎగ్జిబిషన్ కు అనుమతి కావాలంటే భద్రతా చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్ లో నిర్వాహకుల యూనియన్ సభ్యులు మరియు సంబంధిత శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర పరిధి లో ఎగ్జిబిషన్, ఉత్సవాలు, ఈవెంట్లు చేసుకునేందుకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందేందుకు ఖచ్చితంగా రక్షణ భద్రతా చర్యలు పాటించాలని అన్నారు. అందులో భాగంగా ముందుగా వారి ప్లాన్ ను సమర్పించాలని, ఆ ప్లాన్ కు విఎంసి నుండి అనుమతి పొందాక, ప్లానుకు అనుగుణం గా ఏర్పాట్లు చేసుకోవాలని, ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాక, ఎటువంటి అగ్ని ప్రమాదం జరగకుండా అగ్నిమాపక నిరోధక పరికరాలు ఉన్నాయా లేవా అని విఎంసి ఫైర్ ఆఫీసర్లు, ప్రజా ఆరోగ్యం శాఖ పారిశుద్ధ్య నిర్వహణకు తీసుకున్న చర్యలను పరిశీలించి, ట్రేడ్ లైసెన్స్ మరియు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేయాలని అన్నారు. అందుకోసం శాఖలన్నీ సమన్వయంతో జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఎగ్జిబిషన్ నిర్వాహకుల యూనియన్ సెక్రటరీ నందివాడ గోపి పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారం రూ21 వేల వేతనం చెల్లించాలని వినతి

**సానుకూలంగా స్పందించిన కమిషనర్**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలలో చాలా వ్యత్యాసం ఉన్నది. వీరందరికీ సుప్రీంకోర్టు అదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం మరియు లేబర్ యాక్ట్ ప్రకారం కనీస వేతనం రూ 21000 అమలు చేయాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మినిస్ట్రియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ధారా రాంబాబు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో కనీస వేతనం అమలు చేయటంలేదని, కాంట్రాక్టు పద్ధతిన కాంట్రాక్టు పిలిచి నప్పుడే కనీస వేతనం కంటే తక్కువకు కాంట్రాక్ట్ ను పిలవటం నిబంధనలకు విరుద్ధమని, కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్లు అందరూ ఈఎస్ఐ పిఎఫ్ విధిగా చెల్లిస్తున్నారో లేదో కూడా పరిశీలించాలని కోరారు. చాలామంది కాంట్రాక్టర్లు కాంట్రాక్ట్ తీసుకున్న దానికంటే కూడా చాలా తక్కువ వేతనాన్ని చెల్లిస్తున్నారని, నగరపాలక సంస్థ అధికారులు కాంట్రాక్టర్లు కాంట్రాక్టు కార్మికులకు ఎంత చెల్లిస్తున్నారో, ఈఎస్ఐ పిఎఫ్ విధిగా చెల్లిస్తున్నారా లేదా అనే విషయం పరిశీలించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు తమ కాంట్రాక్టర్ ఎవరో కూడా తెలియదంటే ఆశ్చర్యకరంగా ఉందిని. యూనియన్లకు కాంట్రాక్టు కు సంబంధించిన విషయాలను కాంట్రాక్టర్ యొక్క వివరాలను తెలియజేయాలని కోరారు. అదేవిధంగా 2018 పెండింగ్ డి ఎ ఏరియాస్ నేటి వరకు చెల్లించలేదని సత్వరమే చెల్లించేందుకు చర్యలు తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. పీహెచ్ అండ్ నాన్ పీహెచ్ ఉద్యోగస్తులకు రికార్డు అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలని కోరారు. పై విషయాలను సానుకూలంగా విని సత్వరమే పరిష్కారం చేస్తానని యూనియన్ నాయకులకు కమిషనర్ హామీని ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తుపాకుల ప్రతాప్, చదల నాగరాజు, పి లక్ష్మణరావు, రామకృష్ణ, గోపాలకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

### పల్లెవాడ గ్రామ సర్పంచ్ ను పరామర్శించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కైకలూరు డిసెంబర్ 17 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు బుధవారం ఉదయం కైకలూరు మండలం పల్లెవాడ గ్రామ సర్పంచ్ దుట్టా మణికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన దుట్టా మణి కుటుంబ సభ్యులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కైకలూరు మండల పార్టీ అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు (రాము), కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు సమయం రామాంజనేయులు (అంజి), జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బంటుమిల్లి సాదు కొండయ్య, జిల్లా ఆర్టీఐ విభాగ ఎగ్జిక్యూటివ్ మెంబర్ భాష్యం సత్యనారాయణ, జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజా నాగు, భాష్యం కిషోర్, కైకలూరు మండల యువజన విభాగ అధ్యక్షుడు ఫిర్దోస్ ఖాన్, తోట తులసి రావు, కన్నా బాబు, ఈతకోట శీను, మడక శీను, దుట్టా నాని, యాళ్ళ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నో జనవరి 2026 ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి )**ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో జనవరి 2026 నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ఆన్ లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిగ్రీ ఆనర్స్, పీ.జీ. డిప్లమా, డిప్లమా మరియు సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే ఎం.ఏ సైకాలజీ కోర్సుకు కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ 31 జనవరి, 2026 అని తెలిపారు. పీ.జి రెండవ సంవత్సరం, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం మరియు సెమిస్టర్ విధానం లో చదివే విద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్ లైన్ ద్వారా 15 జనవరి, 2026 వరకు చెల్లించవచ్చని, ఇతర వివరాలకు ఇగ్నో వెబ్ సైట్ (%ఞఞఞ.అస్త్రఅశీబ.ఖఎ.అఅ%) ని గాని లేదా కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు అని తెలియచేశారు.

## అన్న క్యాంటీన్లో ఓవర్ హెడ్ ట్యాంక్ కు ఆటోమేటిక్ సిస్టం ను ఏర్పాటు చేయండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్న క్యాంటీన్లో ఓవర్ హెడ్ ట్యాంక్ కు ఆటోమేటిక్ సిస్టం ను ఏర్పాటు చెయ్యాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. బుధవారం ఉదయం హెచ్ బి కాలనీ అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి అన్న క్యాంటీన్లో ఓవర్ హెడ్ టాంక్స్ కు ఆటోమేటిక్ సిస్టం ఏర్పాటు చేయాలని తద్వారా ట్యాంక్ లో నీరు నిండిన వెంటనే ఆటోమేటిక్గా మోటార్ ఆఫ్ అయిపోయి ట్యాంక్ నిండకుండా నీరు వృధా కాకుండా చూసుకోవచ్చని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయాలలో క్రమ తప్పకుండా వాటర్ ట్యాంక్ ను పరిశుభ్రం చెయ్యాలని, అన్ని అన్న క్యాంటీన్లలో ఉన్న వాటర్ ట్యాంకులపై మూత ఖచ్చితంగా ఉండాలని. క్రమ తప్పకుండా అన్న క్యాంటీన్ పైకప్పును పరిశుభ్రపరిచారని తద్వారా రూఫ్ లీకేజీలు ఉండవని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి అన్న క్యాంటీన్ కు కేటాయించిన నోడల్ ఆఫీసర్లు ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి చీఫ్ సిటీ ప్లానర్ కె సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, పర్యవేక్షణ ఇంజనీర్ శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ప్రతిరోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఖచ్చితం గా నిర్వహించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి సచివాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రతిరోజు ఖచ్చితంగా నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, ప్రతి మంగళవారం నుండి శనివారం వరకు మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు ప్రతి సచివాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఖచ్చితంగా నిర్వహించాలని అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం ఎలా చూపాలన్న అంశం పై సచివాలయం సెక్రటరీలకు బుధవారం ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు అధికారులు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే సచివాలయం సెక్రటరీ ముందుగా ఫిర్యాదుదారునికి వద్దకు వెళ్లి గౌరవంగా మాట్లాడాలని, వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకొని త్వరలో ఆ సమస్య పరిష్కరించి ఫిర్యాదుదారునికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు ప్రభుదాస్, కె షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, శ్రీనివాస్, ఏ యు బి శర్మ, సిబ్బంది పాల్గొన్నారు

## పైడమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం 5.47 లక్షలు



పెదన **డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి ఆలయ జాతర మహోత్సవాల అనంతరం హుండీ లెక్కింపు జరిగిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి గోవాడ వెంకట కృష్ణారావు చైర్మన్ వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందనరావు తెలిపారు. ఈ మేరకు ఆలయంలో మహిళ భక్తులచే దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారుల పాలకమండలి సభ్యుల సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 4 నుండి 14 వరకు అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని చెబుతూ, ఆలయ ఉండి ఆదాయం5.47 లక్షల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. జాతర మహోత్సవాల అనంతరం వచ్చే ఆదివారం జరిగే అన్న సమారాధన కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు అమ్మవారి వంశపారంపర్య కుటుంబ సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కే శ్రీనివాసరావు, ప్రసాద్ రావు తదితరులు ఉన్నారు.

# నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

**మచిలీపట్నం డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేవాలయాల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంతో సహకరిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు.దేవాలయాల దర్శనం ద్వారా ఆధ్యాత్మిక చింతన తో పాటు మనస్సుకు ప్రశాంతత కలుగుతుందన్నారు. పెద్ద కరగ్రహారం శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పెదసింగు సామేరు, కమిటీ సభ్యులుగా బొర్రా రాము, పడమట నాగేంద్రం, పరసా వెంకటేశ్వరరావు,పరసా అంకాలు, పరసా ప్రసాద్, కట్టా రవికుమార్, తోట సాయి, నల్ల గోపుల అమ్మాజీ లు ప్రమాణ స్వీకారం చేశారు. దేవాలయాల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చక్కటి ప్రణాళికతో ముందుకు వెళ్తోంది ధర్మకర్తల మండల సభ్యులు అన్నారు. కమిటీ సభ్యులు భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ముందుకు వెళుతూ మంచి మంచి



ఆధ్యాత్మిక కార్యక్రమాలు దేవాలయంలో నిర్వహిస్తూ భక్తుల సహకారం, ప్రభుత్వ సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులు ఆధ్యాత్మిక చింతన తో దేవాలయ ప్రాంగణంలో ఎక్కువ సమయం గడిపేలా చూసుకోవలసిన బాధ్యత అభివృద్ధి కమిటీ సభ్యులదే నన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, ఆక్వా కల్చర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, లంకె నారాయణ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని, గవర్నమెంట్ హాస్పటల్ మాజీ చైర్మన్, తలారి సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ, బోలెంఅయోధ్య రామయ్య, మాజీ సర్పంచ్, పరసా వడ్డీ కాసులు, వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, జనసేన నాయకుడు, తోట భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బత్తిన నాగరాజు, కొల్లాల అంజి,మద్దూరి ప్రసాద్, జె ఎస్ ఎస్ కృష్ణారావు, బిజెపి నాయకులు, కంచర్లపల్లి వెంకట రామారావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీప్రసన్న, ఆలయ ఈవో గోవాడ వెంకట కృష్ణారావు , ఆలయ అర్చకులు చోడవరపు ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు..

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కామినేని.



**కైకలూరు డిసెంబర్ 17 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు ఈరోజు గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ వరహాపట్నం గ్రామంలోని తమ నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హాస్పిటల్ బిల్లుల నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.లబ్ధిదారుల వివరాలు,చావలిపాడు గ్రామానికి చెందిన చలసన మధుబాల రూ. 1,62,517,గోపవరం గ్రామానికి చెందిన బత్తుల శ్యామ్ సుందర్ రూ. 92,600,చిగురుకోట గ్రామానికి చెందిన ఓగిరాల అభిషేకం రూ. 84,258,కైకలూరు గ్రామానికి చెందిన మహమ్మాద్ అన్వర్ రూ. 71,759,ముదినేపల్లి గ్రామానికి చెందిన ఈడే పూర్ణిషా రూ. 55,213,కొవ్వాడలంక గ్రామానికి చెందిన ఘంటసాల కుమారి రూ. 55,000,ఆటపాక గ్రామానికి చెందిన పట్టెం ఇమ్మానియాల్ సన్నీ పాల్ రూ. 50,000,కోట కలిదిండి గ్రామానికి చెందిన కుడుపూడి శ్రీనివాసరావు రూ. 45,013,కొవ్వాడలంక గ్రామానికి చెందిన జయమంగళ తులసి రత్నం రూ. 35,000,కోట కలిదిండి గ్రామానికి చెందిన చిట్టూరి ప్రియాంక రూ. 32,255, కొండంగి గ్రామానికి చెందిన అద్దంకి కృష్ణ కుమారి రూ. 29,100మొత్తం 11 మంది లబ్ధిదారులకు రూ. 7,12,715 ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయబడింది.

## ప్రభుత్వ ఆసుపత్రి ఓపి విభాగం ఉద్యోగులు విధులపై అలసత్వం.

### ఉద్యోగ సమయంలో ఈ పనులు ఏంటి సార్.

**మచిలీపట్నం డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా సర్వజన ఆసుపత్రి గా అభివృద్ధి చెందాక నగర, గ్రామీణ ప్రాంతంలోని అనేకమంది ప్రజలు వైద్యుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వృద్ధి కోసం ఉన్నతాధికారులు అహర్నిశలు శ్రమిస్తుంటే క్రింది స్థాయి ఉద్యోగులు మాత్రం నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ రోగులకు తీవ్రస్థాయి ఆటంకం కలిగిస్తున్నారు. వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం పై ప్రజలకు నమ్మకం, భరోసాని కలిగిస్తున్నారు. ఆసుపత్రిలో పనిచేసే క్రింది స్థాయి సిబ్బంది బాధ్యతారాహిత్యం వల్ల ఆసుపత్రి తీవ్ర విమర్శను మూట కట్టుకుంటుంది.ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓపి సేవలు అందించాల్సిన సిబ్బంది 12:00 గం, ప్రాంతంలోనే తమ విధులను నిర్వర్తించకుండా అలసత్వంగా వ్యవహరించడంతో రోగులు తీవ్ర స్థాయి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధులు నిర్వర్తించాల్సిన వ్యక్తులు లేక ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వటంతో చాలామంది రోగులు వెనుతిరిగి వెళ్ళిపోతున్నారు. ఓపి విభాగంలో దాదాపు ఏడుగురు ఉద్యోగులు విధులు నిర్వర్తించాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే విధులు నిర్వహించటం గమనర్హం. ఓపి విభాగంలో పనిచేసే ఒక ఉద్యోగి తన విధులను నిర్వర్తించకుండా ఆసుపత్రికి సంబంధించిన కంప్యూటర్లో ఇతర కార్యక్రమాలను వీక్షించడం, తన వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లో హీరోహిన్ ఫోటో స్టిల్స్ ను చూసుకోవడంలో బిజీగా ఉండటం ను ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి



విధుల పట్ల అలసత్వం వహించిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భారీగా గంజాయిని పట్టుకున్న కృష్ణాజిల్లా పోలీసులు.

### వాహనాన్ని సీజ్ నిందితుడిని రిమాండ్.



**మచిలీపట్నం డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామని జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు గాంజా రవాణా కు పాల్పడుతున్న వారిని హెచ్చరించారు. గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత రోజు 112 కిలోల గంజాయి అక్రమ రవాణాను పోలీసులు పట్టుకున్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గన్నవరం క్రెటా కారులో అక్రమంగా రవాణా చేస్తున్న 112 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రవాణా చేస్తున్న వాహనాన్ని సీజ్ చేశామన్నారు. గంజాయి అక్రమ తరలింపుకు పాల్పడుతున్న మహారాష్ట్రకు చెందిన దీపక్ తూపే ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి దాదాపు పది లక్షలు విలువ ఉంటుందని అంచనా వేశారు.గంజాయి పట్టుబడిన విధానాన్ని విలేకరులకు వివరించారు.గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత సాయంత్రం 4 నాలుగు గంటలకు బీబీ గూడెం అండర్పాస్ వద్ద గన్నవరం ఎస్ఐ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ODO2 BC 3555 నెంబర్ కలిగిన తెలుపు రంగు క్రెటా కారు లో ఉన్న వ్యక్తి పోలీస్ వారిని గమనించి అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో ఆ వాహనాన్ని నిలువరించి తనిఖీలు చేపట్టారు. ఆ కారులో సుమారు దాదాపు పది లక్షల విలువ కలిగిన (ఒక్కొక్క ప్యాకెట్ కేజీ చొప్పున) మొత్తం 112 ప్యాకెట్లు గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు. వెంటనే అందులో ఉన్న దీపక్ తుపే అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొని విచారించామని తెలిపారు.యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం గానీ రవాణాలను గాని జిల్లాలో ఎక్కడ జరగనివ్వకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేవలం రవాణా దారుల్ని మాత్రమే కాక ఎవరైతే విక్రయిస్తున్నారో వారిని, సరఫరా చేస్తున్న వారిని కూడా అదుపులోనికి తీసుకునేలా చర్యలు చేపడుతున్నాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి నాయుడు , అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ బి సత్యనారాయణ , గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు, గన్నవరం సిఐ బీవీ శివ ప్రసాద్ , ఈగల్ టీం సీఐ ఎం.రవీంద్ర, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగదారులూ అందుకోండి మా గులాబీలు

### విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలో హెల్మెట్ వినియోగ అవగాహన కార్యక్రమాలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ వినియోగదారుల అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించిన వారికి గులాబీలు అందించి అభినందించారు.ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్.వి. రాజశేఖర్ బాబు కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆలోచనల మేరకు,శ్రీమతి షేక్ షరీన్ బేగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) పర్యవేక్షణలో రైడర్ మరియు పిలియన్ రైడర్ ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరంపై ప్రజల్లో అవగాహన పెంపొందించుటకు, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఎన్ఎస్-ఎస్ విద్యార్థుల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విజయవాడ వెస్ట్ జోన్ లో ముఖ్యమైన కూడళ్లలో ప్లకార్డులతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. భవానీ పురం సెక్టార్ సి ఐ సురేష్ ఆధ్వర్యంలో చిట్టినగర్ జంక్షన్ లో ఈ హెల్మెట్ వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సి ఐ తో పాటుగా ఎస్ ఐ లు,ఏ ఎస్ ఐ లు,హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనం ప్రజాదర్బారు

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఇబ్రహీంపట్నం ప్రజా దర్బార్ కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు 'ప్రజాదర్బారు'ల నిర్వహణ నిదర్శనమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బారు) నిర్వహించారు. ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. మొత్తం 215 అర్జీలు సమర్పించారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారంలో ఒక రోజు క్రమంతప్పకుండా మండల కేంద్రాల్లో ప్రజాదర్బారు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం (పీజీఆర్ఎస్) ద్వారా ఆన్లైన్లో నమోదు చేసి జవాబుదా రీతనంతో పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన సేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఇబ్రహీంపట్నంలో రూ.55 కోట్లతో ఇంటింటికీ నీటి కుళాయి పనులు త్వరలో ప్రారంభిస్తారన్నారు. దీనికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని స్పష్టం చేశారు.ఇబ్రహీంపట్నం గాజులపేట, ఈలప్రోలు, మైలవరం పూరగుట్ట ప్రాంతాల్లో కట్టిన కాలనీలలో ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమం

### పశువులకు ఉచిత గర్భకోశ చికిత్సలు చేసిన పశు వైద్యాధికారులు



**చేజర్ల డిసెంబర్ 17 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామము నందు " రాష్ట్రీయ గోకుల్ మిషన్" పథకం కింద ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరమును బుధవారం నిర్వహిం చబడినది.ఈ కార్యక్రమంలో 24 ఎల్ సోమశిల కాలువ చైర్మన్ మరియు గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉడతా హాజరత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులకు మేలు చేకూర్చే కార్యక్రమం అని తెలిపారు. పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణకు ఉచితముగా పరీక్షలు చేసి నిర్ధారణ గావించి ఏమైనా వ్యాధులు సంక్రమించినట్లయితే ఉచితంగా మందులు ఏర్పాటు చేయడం పాడి రైతులకు మంచి పరిణామం అని తెలిపారు.పశు వైద్య అధికారులు పశువులకు ఉచిత గర్భకోశ చికిత్సలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డిఎల్ డిఏ డా. డి.శ్రీనివాస రావు ఉప సంచాలకులు నెల్లూరు డివిజన్ డా.డి. నాగమణి సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల కలువాయి డా.ఎస్. గురుజయంతి చింతలాత్మకూరు పశు వైద్యాధికారి డా.సి. హెచ్.కృష్ణ మోహన్ దాచూరు పశు. వైద్యాధికారి డా.యం.కృష్ణప్రసాద్ చేజర్ల పశువైద్యాధికారి డా.పి.రాజేష్ గొల్లపల్లి గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు.

## ఓగిరాల వెంకటరత్నం చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కైకలూరు డిసెంబర్ 17 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కైకలూరు మండలం భుజబలపట్నంలో జరిగిన ఓగిరాల వెంకటరత్నం ఆదరణ కూడిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓగిరాల వెంకటరత్నం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కైకలూరు మండల పార్టీ అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు (రాము), కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు సమయం రామాంజనేయులు (అంజి), నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షుడు ఉచ్చుల చినరాజు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బంటుమిల్లి సాదు కొండయ్య, జిల్లా ఆర్టీఐ విభాగ ఎగ్జిక్యూటివ్ మెంబర్ భాష్యం సత్యనారాయణ, జిల్లా ఐటీ విభాగ ప్రధాన కార్యదర్శి దాసరి సుధాకర్, జిల్లా వాలంటీర్స్ విభాగ ఉపాధ్యక్షుడు జంగం మధుసుందర బాబు పాల్గొన్నారు.అలాగే భుజబలపట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్యాంబాబు, సీతనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు యెరిచర్ల రాజశేఖర్ (సింగ్), జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజా నాగు, భాష్యం కిషోర్, మత్తె మేజర్, కురెళ్ళ సామెల్, వల్లూరి నాగేంద్ర, పెనుగొండ దానియేలు, సోమాల సువర్ణ రాజు, కైకలూరు మండల యువజన విభాగ అధ్యక్షుడు ఫిర్దోస్ ఖాన్, తోట తులసి రావు, కన్నా బాబు, ఈతకోట శీను, మడక శీను, దుట్టా నాని, యాళ్ళ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా వేమవరప్పాడు గ్రామంలో పోలీసు పర్యటన





**కైకలూరు డిసెంబర్ 17 (వార్తా ప్రభ)** పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా కైకలూరు రూరల్ ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బందితో కలిసి వేమవరప్పాడు గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలతో సమావేశమై వారి సమస్యలు,సూచనలు తెలుసుకున్నారు.గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఇటీవల గుర్తించి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్ను సంబంధిత ఫిర్యాదుదారునికి అందజేశారు.అలాగే షీట్ హోల్డర్గా ఉన్నటువంటి అనుమానితుని నివాసానికి వెళ్ళి, అతని జీవనోపాధి విధానం, ప్రస్తుత ప్రవర్తనపై విచారణ నిర్వహించారు.ఈ పర్యటన అనంతరం అదే గ్రామంలో రాత్రి బస చేశారు.

## పేద విద్యార్థులను ఆదుకోవడంలో దాతలు ముందుకు రావాలి

### ..కె యు ఉపకులపతి ఆచార్య కూన రాంజీ.



**మచిలీపట్నం డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు,స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎంసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కొడాలి ఆకాష్ బ్రైన్ వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి ఆపరేషన్ నిమిత్తం కావలసిన సొమ్ములో కొంత సొమ్ము సాయం అందించేందుకుమానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చింది.ఉపకులపతికి సంస్థ అధ్యక్షుడు జి కిషోర్, కార్యదర్శి డా హసీంబేగ్, ఉపాధ్యక్షుడు బొమ్మిరెడ్డి స్వామి, జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి లురూ 25 వేలు ఆర్థిక సాయం అందచేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి రాంజీ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం విద్యార్థులు ఒక లక్షా యాభై వేలు పోగు చేసి ఇచ్చారన్నారు. తోటి స్నేహితుని ఆదుకోవడంలోవిద్యార్థులు చూపిన చొరవ స్నేహానికి దర్పణంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 5జి సెల్ ఫోన్లతో మరింత వేగంగా అంగన్వాడీ సేవలు

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ 292 మందికి రూ.36.50 లక్షల విలువైన మొబైల్స్ అందజేత



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మరింత వేగంగా అంగన్వాడీ సేవలను అందించడానికి ఐసీడీఎస్ సిబ్బందికి 5జి మొబైల్ ఫోన్లను ఇస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.ఇబ్రహీంపట్నం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 292 మంది ఐసీడీఎస్ సిబ్బందికి రూ.36.50 లక్షల విలువైన 5జి స్మార్ట్ ఫోన్లను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. సేవల్లో వేగం, పారదర్శకత కోసం అంగన్వాడీ వ్యవస్థలో స్మార్ట్ టెక్నాలజీని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరిగేందుకు డిజిటల్ వ్యవస్థ వినియోగం కీలకమన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4 జి ఫోన్లు సరిగ్గా పనిచేయలేదన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం 5జి నెట్ వర్క్ తో ఫోన్ లు అందించినట్లు పేర్కొన్నారు. తల్లిండ్రులు తమ చిన్నారులను నమ్మకం, ధైర్యం, విశ్వాసంతో అంగన్వాడీలకు పంపిస్తున్నారన్నారు. చిన్నారులను సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందన్నారు. అంగన్వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు గారి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# రూపాయి పతనం తో సామాన్యునికి చుక్కలే

● భారీగా కుప్పకూలుతున్న రూపాయి విలువ ● మరోసారి ఆల్ టైమ్ కనిష్ఠానికి రూపాయి విలువ ● తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు







రూపాయి విలువ భారీగా పతనమైంది. అమెరికన్ డాలర్ తో పోల్చి చూస్తే రూపాయి విలువ చారిత్రకంగా అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి విలువ తొలిసారిగా అమెరికన్ డాలర్ కు ప్రతిగా 91 రూపాయల మార్కులు దాటి ముందుకు వెళ్ళింది. ఇది చరిత్రలోనే అత్యంత కనిష్టమైన పతనంగా నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ తో పోల్చి చూస్తే రూపాయి విలువ తొలిసారి 91.075 వద్ద ట్రేడ్ అయ్యింది. దీంతో మొదటిసారి రూపాయి విలువ ఒక అమెరికన్ డాలర్ కు 91 మార్కును టచ్ చేసింది. అయితే గడచిన పది ట్రేడింగ్ సెషన్లలో గమనించినట్లయితే రూపాయి విలువ 90 నుంచి 91 పడిపోయినట్లు గమనించవచ్చు.అంతర్జాతీయ విపణిలో భారతీయ కరెన్సీ విలువ రోజురోజుకూ పడిపోతుంది. గత వారం కూడా భారీగా పడిపోయినా ఆఖర్లో పుంజుకోగా ఇప్పుడు మళ్లీ ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. విదేశీ పెట్టుబడిదారులు భారతీయ స్టాక్స్, బాండ్స్ విక్రయిస్తుండటం, అమెరికాతో ట్రేడ్ డీల్ ఒక కొలిక్కిరాకపోవడం వంటివి కారణంగా కనిపిస్తున్నాయి. వాణిజ్య లోటు పెరగడం అంటే భారత్ ఎక్కువగా ఎగుమతులు చేసే దాని కంటే దిగుమతులే ఎక్కువగా ఉంటాయి. ఇది డాలర్ డిమాండ్ పెంచి రూపాయిపై ఒత్తిడిని పెంచుతోంది. రూపాయి పతనం అవుతుంటే మనకు దిగుమతులు మరింత ఖరీదైనవిగా మారతాయి. తద్వారా ధరలు పెరుగుతాయి. ఇది సామాన్యుడిపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత కరెన్సీ రూపాయి అమెరికన్ డాలరుతో పోలిస్తే భారీగా పడిపోతోంది. గత కొంత కాలంగా తగ్గుతూనే ఉన్న మన మారకం విలువ మరింత క్షీణించింది. ఈ క్రమంలోనే రూ. 90.70 మార్కు దాటి సరికొత్త జీవన కాల కనిష్ఠ స్థాయిని తాకింది. గత వారం కూడా ఒక దశలో 90.50 మార్కు దాటి గురు, శుక్రవారాల్లో కాస్త పుంజుకొని 90 మార్కు దిగువకు చేరింది. దేశీయ, అంతర్జాతీయ కారకాలు రెండూ రూపాయి పతనానికి కారణమవుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా అమెరికా- భారత్ ట్రేడ్ డీల్ సహా వాణిజ్య లోటు పెరగడం, అంతర్జాతీయ విపణిలో డాలర్ డిమాండ్ పెరగడం, విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తుండటం వంటివి రూపాయి పతనానికి దారితీస్తున్నాయి. రూపాయి భారీ పతనంతో ఈ ఏడాదిలో ఆసియాలో వరస్ట్ పెర్ఫామర్‌గా రూపాయే ఉండటం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూస్తే డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 5.5 శాతం తగ్గింది. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై దిగుమతి సుంకాల్ని 50 శాతానికి పెంచడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. అమెరికా సుంకాల వల్ల మన ఎగుమతులు ప్రభావితం అయ్యాయి. అదే సమయంలో డాలర్ విలువ పెరుగుతుండటం వల్ల దిగుమతులు భారం అవుతున్నాయి. ఈ టారిఫ్ లను తగ్గించుకునేందుకు భారత్- అమెరికా చాలా కాలంగా చర్చలు కొనసాగిస్తున్నప్పటికీ ఇది ఎప్పుడు కుదురుతుందో ఇప్పటివరకు ఒక స్పష్టత రాలేదు. ఒకవేళ ఒప్పందం కుదిరినా దాంట్లో భారత్‌పై సుంకాల్ని తగ్గించేందుకు అమెరికా అంగీకరిస్తుందో లేదో చూడాలి. దీనికి తోడు అంతర్జాతీయంగా అనిశ్చితి నేపథ్యంలో భారతీయ ఈక్విటీల నుంచి విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. 2025లోనే ఇప్పటివరకు చూస్తే విదేశీ ఇన్వెస్టర్లు 18 బిలియన్ డాలర్లకు పైగా విలువైన భారతీయ స్టాక్స్‌ను అమ్మేశారు. పోర్ట్‌ఫోలియో అవుట్‌ఫ్లోస్‌లో ఇదో రికార్డు. ఇంకా డిసెంబర్ నెలలోనే 500 మిలియన్ డాలర్లకుపైగా విలువైన బాండ్లను విక్రయించారు. రూపాయి విలువ తగ్గడానికి ప్రధానంగా విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుంచి నిధులను పెద్ద ఎత్తున వెనక్కి తీసుకుంటున్నారు. ఈ కారణంగా కూడా రూపాయి విలువ తగ్గినట్లు గమనించవచ్చు. దీనికి తోడు భారత్ అమెరికా మధ్య జరగాల్సిన వాణిజ్య చర్చలు జాప్యం అవుతున్నాయి ఇది కూడా రూపాయి విలువ తగ్గడానికి ఒక ప్రధాన కారణంగా చెబుతున్నారు. విదేశీ నిధులు వెనక్కు తరలి వెళ్లడం వాణిజ్యపరంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలోనే రూపాయి విలువ తగ్గుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే అదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్ బలహీనపడుతోంది. కానీ రూపాయి అంతకన్నా ఎక్కువ బలహీనపడటం ఇప్పుడు ఆందోళన కలిగించే అంశంగా మారింది అని చెప్పవచ్చు. అయితే క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం కూడా కాస్త ఆందోళన తగ్గించే అవకాశంగా చెప్పవచ్చు. ఎందుకంటే రూపాయి విలువ తగ్గే కొద్దీ చెముడు కోసం ఎక్కువ డాలర్లు భారత్ చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడు క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన నేపథ్యంలో తక్కువ డాలర్లకే ఆయిల్ లభిస్తుంది. రూపాయి విలువ తగ్గినట్లయితే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ఖర్చు పెరుగుతుంది. అలాగే భారత్ పలు విదేశీ బ్యాంకు ల నుంచి, ఇతర దేశాల నుంచి గనుక అప్పులు తీసుకున్నట్లయితే వాటిపై చెల్లించే వడ్డీ డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. డాలర్ల కోసం ఎక్కువ రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. తద్వారా ఎక్కువ వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా ఇది నష్టం అని చెప్పవచ్చు. ఎందుకంటే ట్యూషన్ ఫీజును వారు డాలర్లలో చెల్లించాలి. రూపాయి బలహీనపడితే మొత్తం ఖర్చు పెరుగుతుంది. విదేశీ దిగుమతులు, విదేశీ ఎగుమతుల కంటే ఎక్కువ కావడంతో వాణిజ్య లోటు పెరగడం కూడా రూపాయి పడిపోవడానికి ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మరోవైపు విదేశాల నుంచి దిగుమతి చేసే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. తద్వారా వాణిజ్య లోటు పెరుగుతుంది. వాణిజ్య లోటు పెరగడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది తీరని నష్టం కలిగిస్తుందని చెప్పవచ్చు.



- ఇస్కా రాజేష్ బాబు ,
సీనియర్ జర్నలిస్ట్ ,
93973 99298

## ఖాతాదారులకు లాభాలు పంచడం అభినందనీయం.

### చెక్కుల పంపిణీలో ఎమ్మెల్సీ జయమంగళ



**కైకలూరు డిసెంబర్ 17 (వార్తా ప్రభ)** బ్యాంకులో వచ్చిన లాభాల నుంచి కొంతమేర ఖాతాదారులకు పంపిణీ చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తెలిపారు. బుధవారం సాయంత్రం కైకలూరు పట్టణంలోని విద్యాంజలి కాలేజ్ సమీపంలో శ్రీక ృష? ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఖాతాదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, శ్రీక ృష? ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకులో 2016%--%2017 నుండి 2024%--%2025 వరకు ఖాతాదారులు నిర్వహించిన లావాదేవీల ఆధారంగా 38 శాతం డివిడెంట్ లాభాలను పంచడం అభినందనీయమన్నారు. ఈ విధంగా లాభాలు పంచడం వల్ల బ్యాంకులపై ఖాతాదారులకు మరింత విశ్వాసం పెరుగుతుందన్నారు. సొసైటీ బ్యాంకులు గ్రామాలకు పట్టుకొమ్మల వంటివని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు, ప్రజాప్రతినిధులు, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కేంద్రాల్లో జేసీ తనిఖీలు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** భవానీపురం, నున్న ప్రేమవిహార్, ప్రేమ్ నికేతన్, షారోన్ గ్రేస్ చిల్డ్రన్ హోమ్, నూతన భవన్ బాలల సంరక్షణ కేంద్రాలను జాయింట్ కలెక్టర్, జిల్లా స్థాయి కమిటీ చైర్మన్ ఎస్.ఇలక్కియా ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు చేశారు. ముందుగా నూతన్ భవన్ ను సందర్శించి అందులో ప్రత్యేక అవసరాల కలిగిన బాలలకు అందించే వైద్యం, ఆహారం, ఆరోగ్య పరిస్థితి గురించి జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ఈ బాలలు ఎప్పటి నుంచి ఇక్కడ ఉంటున్నారు? ఏ ప్రాంతం నుంచి వచ్చారు? అదేవిధంగా కుటుంబ సభ్యులు ఎప్పుడైనా వస్తారా? తదితర అంశాలను కేంద్రం ఇన్ చార్జిని అడిగి తెలుసుకున్నారు. ఫిజియోథెరఫీ సేవలు అందించే వారితో పాటు డాక్టర్ ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బాలలందరికీ ప్రాథమిక విద్య అంశాలను నేర్పించాలని సూచించారు. ప్రీ స్కూల్ మెటీరియల్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మెనూ చార్ట్ పాటించాలని సూచించారు. ప్రతిరోజు ఆకుకూరలు, కూరగాయలు మరియు ప్రొటీన్స్ కలిగిన ఆహారం అందించాలని సూచించారు. కిచెన్, స్టోర్ రూమ్ లు మరియు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో బాలలు ఆటలు ఆడుకోవటానికి అవసరమైన స్థలం ఉండాలని సూచించారు. రిజిస్టర్లను పరిశీలించి, జువినెల్ జస్టిస్ చట్టం నియమ నిబంధనలు ప్రకారం అన్ని రిజిస్టర్లు ఉండేవిధంగా ఉండాలని ఆదేశించారు. తరువాత బాలలతో ముఖాముఖి మాట్లాడి ఈ కేంద్రాలు అందిస్తున్న సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని బాలలను ప్రోత్సహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, జువినెల్ జస్టిస్ మెంబెర్ వి.అన్నామణి, సీడీపీవో పుష్పలత, డాక్టర్ మీనా, డాక్టర్ సురేష్, ప్రభాకర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ డే సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగి మరీదు వెంకటస్వామి కి ఘన సన్మానం



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 17(వార్తాప్రభ)**రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులను సన్మానించడం అభినందించదగ్గ విషయమని మారీదు వెంకటస్వామి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం గన్నవరం లో పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ కు చెందిన హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగి, హనుమాన్ జంక్షన్ లో ఉన్న ఆశాజ్యోతి హెండిక్యాపెడ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు మరీదు వెంకటస్వామి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పెన్షనర్స్ మాట్లాడుతూ వెంకటస్వామి రిటైర్ అయి వికలాంగుల సేవలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. ఇది అందరికీ సాధ్యపడే విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో గంటా సత్యన్నారాయణ, ఇందిరా దేవి, కొట్నాని రామచంద్రరావు, చక్కా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గుర్రై రైతు మృతి.



**నాగాయలంక: అవనిగడ్డ: డిసెంబర్ 17(వార్తాప్రభ ప్రతినిధి)**నాగాయలంక మండలం పర్ర చివర గ్రామంలో బుధవారం ఉదయం తన వ్యవసాయ పొలం లో పనిచేసుకుంటుండగా ఆరేవరపు వీర రాఘవయ్య (42) అనే రైతు పాము కాటు కు గురయ్యాడు.పాము కాటుకు గురైన వ్యక్తిని హుటా హుటిన స్థానికులు నాగాయలంక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా పరిస్థితి విషమం గా ఉండటం తో వైద్యుల సూచన మేరకు అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాఘవయ్య చికిత్స పొందుతూ మృతి చెన్డడు. మృతుడు రాఘవయ్య కూలి పనులు చేసుకుంటూ వ్యవసాయమే జీవనధారంగా జీవిస్తున్నట్లు భార్య ఇరువురు ఆడపిల్లలు ఉన్నట్లు బందు వర్గాలు తెలిపారు.

## మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ ఉద్యోగాలు సాధించిన అక్కాచెల్లెళ్లు

### ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**మహిళా కానిస్టేబుల్స్ గా ఉద్యోగాలు సాధించిన అక్కాచెల్లెళ్లను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. జి.కొండూరు మండలంలోని వెల్లటూరు శివారు భీమవరప్పాడు గ్రామానికి చెందిన వంగూరు చిట్టిబాబు భవానిపురం పోలీస్ స్టేషన్ లో గత 35 ఏళ్లుగా హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఇరువురు కుమార్తెలు రత్నశ్రీ, జయశ్రీలు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన కానిస్టేబుల్స్ ఉద్యోగాలకు అర్హత సాధించి నియామక పత్రాలు పొందారు. వీరు బుధవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదును ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కలిశారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. వారు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. వారికి జ్ఞాపికలను అందజేశారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## బడేటి రాధాకృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు.



**కైకలూరు డిసెంబర్ 17 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, ఏలూరు నియోజకవర్గంలోని ఏలూరులో శాసనసభ్యుడు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఆయనను కలిసి పలువురు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కోట కోటిలింగం బాబు (కె.కె. బాబు), కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, కైకలూరు పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గా సేవకునిగా వెంకటరత్నం సేవలు మరువలేనివి- బొడ్డు నోబుల్.



**కైకలూరు డిసెంబర్ 17 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్ ,ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామానికి చెందిన ఓగిరాల శ్రీకాంత్ తండ్రి వెంకటరత్నం ఆదరణ కూడిక కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా వెంకటరత్నం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓగిరాల వెంకటరత్నం డాక్టర్ గా ఒక ఏసుక్రీస్తు సేవకునిగా అందించిన సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో సదర్ల సువర్ణ రాజు, రామవరం ఈశ్వర్ ప్రభాస్, అడుగుల సువర్ణ రాజు, బొడ్డు తంబి, పలువురు నాయకులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల వేళ కాకినాడలో ట్రాఫిక్-పారిశుధ్యంపై కఠిన చర్యలు

### వాణిజ్య సంస్థల యజమానులతో సమావేశంలో కమిషనర్ స్పష్టత



**0కాకినాడ: డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగల నేపథ్యంలో కాకినాడ నగరంలో ట్రాఫిక్ రద్దీ, పార్కింగ్ అవ్యవస్థ, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని వాణిజ్య సంస్థల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు.డిసెంబర్ 20 నుంచి జనవరి 20 వరకు పెద్ద సంఖ్యలో సందర్శకులు రానున్న నేపథ్యంలో ప్రజల భద్రత, సులభ రవాణా కోసం షాపులు, మాల్స్ యజమానులు తప్పనిసరిగా సహకరించాలని కోరారు. ప్రతి షాపు వద్ద శిక్షణ పొందిన పార్కింగ్ అటెండెంట్లను నియమించి వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలన్నారు. ప్రవేశద్వారాలు, కీలక ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పెంచాలని సూచించారు. అధిక ట్రాఫిక్ ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి నియంత్రణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. బకాయి పన్నులు వెంటనే చెల్లించాలని ఆదేశించారు.రాబోయే శనివారం ముఖ్యమంత్రి నిర్వహించనున్న %ూూూూ% కార్యక్రమం విజయవంతానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, చెత్తను వేరు చేసి పారవేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ నెల 21వ తేదీ నుంచి షాపింగ్ కాంప్లెక్సుల ముందు సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించాలన్నారు.ట్రాఫిక్ సిఐ ఎన్ రమేష్ మాట్లాడుతూ నగర జనాభా 6.5 లక్షలకు చేరిందని, ఎన్. హెచ్-214 హైవే పూర్తికాకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయని తెలిపారు. అవసరమైన 180 మంది సిబ్బంది స్థానంలో ప్రస్తుతం 40 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. లెఫ్ట్ సైడ్ పార్కింగ్‌ను కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు.ట్రాఫిక్ సిఐ 2 అప్పలనాయుడు మాట్లాడుతూ డబుల్ పార్కింగ్ ప్రధాన సమస్యగా మారిందని, రోడ్ మార్కింగ్స్, సెల్లార్ పార్కింగ్ లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని చెప్పారు. ప్రైవేట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల సహకారం అవసరమని సూచించారు.చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గ్రంధి బాబ్జి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా రహదారుల వెడల్పు పెరగకపోయినా ట్రాఫిక్ మాత్రం భారీగా పెరిగిందన్నారు. ఖాళీ స్థలాలను తక్కువ ఫీజుతో పార్కింగ్‌కు వినియోగించాలని సూచించారు. క్లోత్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధి బి. సత్యనారాయణ డబుల్ పార్కింగ్ నియంత్రణే పరిష్కారమని పేర్కొన్నారు.సూపరింటెండింగ్ ఇంజినీర్ పి వెంకట్రావు మాట్లాడుతూ సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణకు సుమారు ?80 లక్షలు అవసరమని తెలిపారు. 20 ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా ఛాలాన్లు జారీ చేసే ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్ పండుగల కాలంలో చెత్త పెరుగుతున్నందున అదనపు డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి, కాలువల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.సమావేశం చివర్లో కమిషనర్ మాట్లాడుతూ, “అవ్యవస్థిత ట్రాఫిక్ నుంచి ప్రజలను రక్షించడమే మన లక్ష్యం. ప్రజలు లేకపోతే వ్యాపారాలు లేవుబీ వ్యాపారాలు లేకపోతే ప్రజలు లేరు” అంటూ అందరి సమన్వయంతో క్రమశిక్షణ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, అదనపు కమిషనర్ కే శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వ్యాపారస్తులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏసు సన్మార్గం అనుసరణీయం

### సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే వసంత



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**యేసు సన్మార్గం అందరికి అనుసరణీయం అని తెలిపారు మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. ఇబ్రహీంపట్నంలోని సియోను ప్రార్ధనా మందిరంలో సెమిక్రిస్మస్ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేశారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని తెలిపారు. లోక రక్షకుడైన యేసుక్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలన్నారు. ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న బి ఎస్ ఆర్



**కలిదిండి డిసెంబర్ 17 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం కలిదండిలో ఫిజియోథెరపీ ప్రారంభ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొని ఫిజియోథెరపీ ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలిదిండి టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పోకల జోగురాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రత్నరావు, నాయకులు బీఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఆర్.వో ఆఫీస్ లో ఘనంగా జరిగిన సెమి క్రిస్మస్ వేడుకలు.





**గుడివాడ: డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ డివిజన్ ఎం.ఆర్.వో ఆఫీస్ నందు యం.ఆర్ ఓ కిరణ్ కుమార్ సహకారంతో సెమి క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిషప్.డాక్టర్. జి.శ్యాంబాబు క్రిస్మస్ సందేశాన్ని అందించగా పాస్టర్.సునీల్ కుమార్ ప్రత్యేక ప్రార్ధన చేసారు.అనంతరం ఎం.ఆర్.వో క్రిస్మస్ కేక్ కట్ చేసి,క్యాండిల్ సర్వీస్ లో పాల్గొన్నారు.సిబ్బంది సెమి క్రిస్మస్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఒక్క సర్వేతో అన్ని పథకాలు.. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే -2025



**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :**బుధవారం ఉదయం గుడివాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయములో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గుడివాడ వారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. సదరు శిక్షణ కార్యక్రమం 12 సచివాలయములలో పని చేయుచున్న సిబ్బంది అందరూ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి హాజరు కావడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు మరియు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశం ఆయా గ్రామ సచివాలయ పరిధిలో ప్రతి కుటుంబం విద్యా, స్థితిగతులు వివరాలు, ఉపాధి వివరాలు ఈ సమాచారం ప్రత్యేక యాప్ లో నమోదు చేసి ఆ కుటుంబంలో 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కసభ్యుడు ఈ కే వై సీ తో పూర్తి చేయడం జరుగుతుందని గుడివాడ ఎంపీడీవో బి. వై. విష్ణు ప్రసాద్ పేర్కొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ అభినందనీయం



**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో బుధవారం చాత్రాలయ ఎయిమ్ ఫర్ సేవ హాస్టల్లో ఉన్న 10వ తరగతి విద్యార్థులకు అల్ ఇన్ వన్ పుస్తకాలు ఇవ్వటం జరిగింది. దీని ఖరీదు షుమారు రూ. 1350/- లు అయినది. అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణ మూర్తి డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ వై. నాగేశ్వరరావు సెక్రటరీ జి. కిరణ్ బాబు, ఏ జీ ఎం. రమణ మూర్తి, మొదలగు వారు పాలుగోన్నారు.

## విద్యావికాస్ పీ.ఈ.టి 'వెలగా'కు శుభాభినందనలు



**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా లోని ఎస్.ఎన్. ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో డిసెంబర్ 13, 14 తేదీలలో వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అండ్ గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 45వ ఏ.పీ. స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ అండ్ 2025 పోటీలలో విద్యావికాస్ పాఠశాల పీ.ఈ.టి వెలగా సుధాకర్ విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో 5 కిలోమీటర్ల రన్నింగ్, 5 కిలోమీటర్ల వాకింగ్ విభాగాల్లో రెండు గోల్డ్ మెడల్స్, అలాగే హ్యామర్ త్రో విభాగంలో ఒక సిల్వర్ మెడల్ సాధించి విద్యావికాస్ విద్యాసంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యావికాస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మాట్లాడుతూ వెలగా సుధాకర్ విజయం విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యతను తెలియజేసే ప్రేరణ. చదువుతో పాటు క్రీడల్లోనూ ఉన్నత స్థాయికి చేరవచ్చని ఆయన నిరూపించారని ప్రశంసించారు. విద్యావికాస్ హైస్కూల్ హెడ్మాస్టర్ చాత్రగడ్డ నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ సుధాకర్ కృషి, క్రమశిక్షణ, పట్టుదల విద్యార్థులకు ఆదర్శం. ఆయన సాధించిన ఈ ఘనతతో విద్యావికాస్ పాఠశాల ప్రతిష్ఠ రాష్ట్ర స్థాయిలో మరింత పెరిగిందని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వెలగా సుధాకర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

## రక్తదానం చేయండి -ప్రాణదాతలు కండి

**-కొనకళ్ల సీతయ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య**

**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** బుధవారం 13వ వార్డు నివాసి గినీదికుల నాగేంద్రం (వ॥ 45 సం॥) కాలు జారి పడటము జరిగినది. చేతికి బోకు విరిగినది గుడివాడ ఏరియ హాస్పిటల్లో చేరినారు డాక్టర్లు ఆపరేషన్ చేయాలి ఓ పాజిటివురక్తము కావాలని కొనకళ్ల సీతయ్య కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గుడివాడ చెప్పినారు వెంటనే నాకు ఫోన్ చేసి వివరము చెప్పినారు. వెంటనే మా ట్రస్టు సభ్యుడు మద్దుల పవన్ కుమార్ వెళ్లిరక్త దానము చేసినారు ఆపరేషన్ అయినది పేషెంట్ కులాసా సకాలములో రక్తదానము చేసిన పవన్ కుమార్ ని నాగేంద్రం కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు.

## ఫోటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏ.ఐ, వర్క్‌షాప్ పోస్టర్ ఆవిష్కరణ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఏలూరు ఫోటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన జరగనున్న ఏ.ఐ, వర్క్‌షాప్‌కు సంబంధించిన పోస్టర్‌ను హనుమాన్ జంక్షన్ శ్రీనివాస డిజిటల్ స్టూడియోలో బుధవారం అసోసియేషన్ నాయకులు విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో ఏ.ఐ,వర్క్‌షాప్ పోస్టర్‌ను ఏలూరు ఫోటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దాల శేఖర్, సెక్రటరీ దుర్గారావు,హనుమాన్ జంక్షన్ అసోసియేషన్ సెక్రటరీ తాడి రంగారావు, ట్రెజరర్ గంటా శ్రీనివాస్, అంబళ్ల వెంకట రంగారావు, కొప్పుల మహేష్,కళ్లేపల్లి నారాయణరావు,కోలపల్లి మల్లేశ్వరావు, అంజన్ కుమార్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ వారీ అధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు..

● వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే రాము





**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** పశువుల పాకలో పుట్టిన ఏసుప్రభువు కష్టాలను ఇష్టంగా చేస్తూ సంతోషంగా జీవించారన్నారు.. ఆయన చూపిన మార్గంలోనే ఎంత కష్టమైనా సరే గుడివాడ అభివృద్ధికి ఇష్టంగా పని చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు లోని గ్రేస్ గార్డెన్స్ ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము -సుఖదా దంపతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా మినిస్ట్రీస్ కన్వీనర్ రెవరెండ్ సజ్జ బర్నబాస్ తో కలిసి ఎమ్మెల్యే రాము.. క్రిస్మస్ కేక్ కట్ చేసి దైవ సేవకులు, కూటమి నాయకులకు తినిపిస్తూ విశ్వాసులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. బర్నబాస్ సజ్జా చేసే మంచి కార్యక్రమాలు నాలాంటి వారికి ఎందరికో స్ఫూర్తిని ఇస్తున్నాయన్నారు. సమాజానికి అవసరమైన ప్రతిసారి ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, గత ఏడాది వచ్చిన వరదల సమయంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. తాను కూడా ప్రజలకు సేవకుడిగా కాకుండా సహాయకుడిగా పనిచేస్తున్నానని పేర్కొన్న ఎమ్మెల్యే రాము సేవకు, సహాయానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఎంత కష్టమైనా సరే గుడివాడ అభివృద్ధి కోసం ఇష్టంగా పని చేస్తానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. వేడుకల్లో భాగంగా మానవాళి హితం కోసం మినిస్ట్రీస్ కన్వీనర్ బర్నబాస్ సజ్జా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, వెనిగండ్ల ఫౌండేషన్ సభ్యులు దేవరపల్లి వినయ్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, సత్యసాయి, చేకూరు జగన్ మోహనరావు, దైవ సేవకులు, మినిస్ట్రీస్ సభ్యులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు, పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఆశాజ్యోతి ధరమ్ స్వరూప్ నకారా

● గుడివాడలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం.. పేదలకు పలు సేవా కార్యక్రమాలు..



**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** బుధవారం నేషనల్ పెన్షనర్స్ డే సందర్భంగా స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీసు వద్ద ఏఐబిఎస్ఎన్ఎల్ పిడబ్ల్యుఏ గుడివాడ బ్రాంచ్ అధ్యక్షులు సిహెచ్ రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల సంఘం గుడివాడ అధ్యక్షుడు భవిరి శంకర్ నాథ్, బ్యాంకర్స్ యూనియన్ అధ్యక్షులు రమణమూర్తి, రామారావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సంఘ కార్యదర్శి చింతలూరు సత్యనారాయణ మాట్లాడుతూ డి యస్ నకారా పెన్షన్ దారుల కోసం చేసిన న్యాయ పోరాటం ఆయనకు విశేషమైన గుర్తింపు లభించుటకు కారణమైందన్నారు. పదవీవిరమణ తర్వాత పెన్షన్ చెల్లింపు లలో ప్రభుత్వాల వివక్షతను గమనించారు. స్వయంగా పెన్షన్ బాధితుడైన నకారా మరికొంత మంది పెన్షన్ బాధితులతో కలసి దేశ ఉన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో రాజ్యాంగం లోని ఆర్టికల్ 32 క్రింద కేసు నెం. 5939-41/1980 రిట్ పిటిషన్ దాఖలు చేసారు. ఆనాడు సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై.వి.చంద్రచూఢ్ మరియు ఓ.చిన్నపురెడ్డి, హరూల్ ఇస్లాం, వి.డి. తుల్జాపూర్కర్, డిఏ దేశాయి ఈ ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం సంక్షేమ రాజ్యం యొక్క బాధ్యతలు, గతంలో యిచ్చిన తీర్పులు, భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14, వాటి పూర్వాపరాలను పరిశీలించి 1982 డిశంబర్ 17 న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించినది. తీర్పు యొక్క సారాంశాన్ని ఐదుగురు న్యాయమూర్తులలో ఒకరైన జస్టిస్ దేశాయి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి రాజారావు తిలక్ వి నాగేశ్వరావు బి వి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు

## మ్యాథ్స్ ఒలింపియాడ్ కు అర్హత సాధించిన గౌతమ్ స్కూల్ గుడివాడ విద్యార్థులు..



**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ వారు ప్రతిష్టాత్మకంగా నవంబరు 16న విజయవాడలో నిర్వహించిన రీజనల్ మేథమెటికల్ ఒలంపియాడ్ (ఆర్.ఎమ్.ఒ) పోటీ పరీక్ష రెండవ లెవల్లో అత్యంత ప్రతిభ కనబరిచి 13మంది విద్యార్థులు మూడవ లెవల్‌కు అర్హత సాధించారని ఫ్యాక్ట్ ప్రిన్సిపల్ ఎమ్. రామిరెడ్డి తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు డి.కీర్తన్ రెడ్డి, ఎమ్.నీరజ్ కుమార్, కె.నిహాల్ రెడ్డి, డి.వ్యాగ్రీస్ చౌదరి, పి. ప్రణీత్ రెడ్డి, బి. గురుదీపక్ రెడ్డి, ఎ. కార్తీక్ రెడ్డి, ఎస్.కె. సాజిద్ రెహన్, వి.హేమ సాయి సిద్ధార్థ, బి. జశ్వంత్ మరియు 9వ తరగతి విద్యార్థి డి.తేజిత్ నాయుడు, జి. పునీత్ యాదవ్, వి. వైష్ణవ రెడ్డి లు జనవరి 18వ తేదీన జరగబోవు ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలంపియాడ్ పరీక్షకు హాజరవుతారు. ఇంతటి ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను స్కూల్ ఫ్యాక్ట్ ప్రిన్సిపల్ శ్రీ ఎమ్. రామిరెడ్డి అభినందిస్తూ ప్రణాళిక బద్ధమైన కాన్సెప్చువల్ టీచింగ్ మెథడాలజి, విద్యార్థుల ఆలోచన శక్తి పెంపొందించుటకు ఎంత ఉపయోగ పడుతుందో ఈ రిజల్ట్ తెలియజేస్తున్నదని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపల్స్ ఎమ్. సత్యారామ్, పి. లక్ష్మి ప్రసాద్, కె. జ్యోతి, ఆర్. ప్రశాంతి లు స్కూల్ ఆవరణలో జరిగిన సభలో అభినందించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం





**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గుడివాడ ఎ.జి.కే. స్కూల్ నందు బాల్య వివాహ యుక్త 100 రోజుల కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ అధికారిణి యమ్. పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహం బాలబాలికల భవిష్యత్తును, అరోగ్యాన్ని, విద్యను దెబ్బతీస్తాయని సూచించారు. బాల్యవివాహాలను ఎవరూ ప్రోత్సహించరాదు. అడపిల్లలందరూ చక్కగా చదువుకుని వారి కాళ్ళ మీద వారు నిలబడాలి అని బాలబాలికలకు సూచించారు. గుడివాడ ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ పరిధిలోని 251 అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న కార్యకర్తలకు కొత్త మొబైల్స్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

**నేడు అంగన్‌వాడీ సహాయకురాండ్ల పోస్టులకు.. :** గుడివాడ ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ పరిధిలోని గుడివాడ అర్బన్ నందివాడ మండలం గుడ్లవల్లేరు మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకురాండ్ల పోస్టులకు రేపు అనగా ది. 18 -12 -2025 న గుడివాడ ఆర్డీఓ కార్యాలయము నందు ఉదయం 9 గంటలకల్లా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు అవ్వవలసినదిగా తెలియజేయటమైనది.

## తీర ప్రాంత భద్రతకు బలమైన చర్యలు,నైపుణ్యాభివృద్ధికి ఊతం ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం శుభవార్త



**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల భద్రతను మరింత బలోపేతం చేస్తూ, సామాజికంగా వెనుకబడిన వర్గాల నైపుణ్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టినట్లు రాజ్యసభలో స్పష్టమైంది. ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ కేంద్ర మంత్రులు తుఫాన్ సన్నద్ధత,నైపుణ్య శిక్షణపై వివరాలు వెల్లడించారు. జాతీయ తుఫాన్ ప్రమాద నివారణ ప్రాజెక్టు దశ-I కింద ఆంధ్రప్రదేశ్‌లో ?354.84 కోట్ల వ్యయంతో 219 బహుళోద్దేశ తుఫాన్ ఆశ్రయ కేంద్రాలు నిర్మించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. ఈ దశ 2018లో పూర్తయ్యిందని, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తీర భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాకినాడలో 9 తుఫాన్ షెల్టర్లు ఉండగా, శ్రీకాకుళం,నెల్లూరు, కోనసీమ,కృష్ణా,పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ విస్తృత కవరేజ్ ఉందన్నారు. ఈ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ప్రాథమిక వైద్య సేవలు, దివ్యాంగులకు అనుకూల ఏర్పాట్లు, విపత్తులను తట్టుకునే నిర్మాణం వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఇదే సమయంలో, (ప్రధాన్ మంత్రి దక్షత ఔర్ కౌశల్ సంపన్న హిత(గ్రాహి) పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో 5,331 మందికి నైపుణ్య శిక్షణ అందించగా,అమలు సంస్థల ద్వారా రూ.493.77 లక్షల నిధులు వినియోగించినట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి బి.ఎల్. వర్మ తెలిపారు.

## హనుమాన్ జంక్షన్ లో పశువులకు కృత్రిమ గర్భాధారణ శిక్షణ

**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన పరిస్థితుల్లో కృష్ణా మిల్క్ యూనియన్ తమ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. బుధవారం హనుమాన్ జంక్షన్ పాల శీతల కేంద్రం లోని కార్యాలయంలో టెక్నీషియన్స్ తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ మెరుగైన పాడి పరిశ్రమ పునరుత్పత్తి అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భధారణ శిక్షణ కార్యక్రమం డాక్టర్ ప్రసాద్ లింగం ఆధ్వర్యంలో జరిగింది. సెమెన్ వర్కర్స్ కి సాంకేతిక పరిజ్ఞానంను వివరించడం జరిగింది



## గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 2**




"వైయత్తు వాళ్వీర్గాళ్! నాముమ్ నమ్ పావైక్కుచ్,
చేయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో!
పార్కడలుళ్ పైయత్తుయిన్ల పరమనడి పాడి,
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి,
మైయిట్టెళుదోమ్ మలరిట్టు నాముడియోమ్,
చేయ్యాదన చేయ్యోమ్ తీక్కురళై చెన్టోదోమ్,
ఐయముమ్ పిచ్చైయుమ్ ఆన్దనైయుమ్ కైకాట్టి,
ఉయ్యుమారెణ్ణి ఉగన్దేలోరెమ్బావాయ్."

భావార్థం

ఈ భూమండలంపై గోకులంలో జన్మించిన ఓ భాగ్యవతులారా! మనమందరం కలిసి ఆచరించబోయే ఈ పావై వ్రతం (ధనుర్మాస వ్రతం) యొక్క నియమ నిబంధనలను, ఆచరణా పద్ధతులను సావధానంగా ఆలకించండి. ఇది కేవలం బాహ్యమైన క్రతువు కాదుబీ మనసును పరమాత్మ వైపు మళ్లించే ఒక పవిత్ర యజ్ఞం.

1. భగవన్నామ సంకీర్తనం – క్షీర సాగరంలో శేషతల్పంపై యోగనిద్రలో ఉన్న ఆ పరమపురుషుని, ఆశ్రిత పక్షపాతి అయిన శ్రీకృష్ణుని దివ్య పాదారవిందములను మాత్రమే మనం కీర్తించాలి. మన వాక్కు, మనస్సు ఆ మాయావి యందే లీనమై ఉండాలి.

2. ఇంద్రియ నిగ్రహం – త్యాగ బుద్ధి

ఈ వ్రత కాలంలో లౌకిక సుఖాలను, దేహ భోగాలను త్యజించి నిరాడంబరతను పాటించాలి:

ఆహార నియమం: రుచికరమైన నెయ్యిని, పాలను ఈ మాసమంతటా వర్జించాలి.

అలంకరణ త్యాగం: కళ్లకు కాటుక దిద్దుకోవడం, ముంగురులలో పూలను ధరించడం వంటి బాహ్య సౌందర్య సాధనాలకు దూరంగా ఉండాలి.

శుచిత్వం: వేకువజామునే చన్నీటి స్నానం ఆచరించి ఆత్మీయ శుద్ధిని పొందాలి.

3. సత్ప్రవర్తన – వాక్శుద్ధి

నిషిద్ధ కార్యాలు: శాస్త్ర విరుద్ధమైన పనులను, మన పెద్దలు అంగీకరించని కార్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదు.

అసత్య వర్జనం: ఒకరిపై చాడీలు చెప్పడం, కఠినమైన మాటలు మాట్లాడటం లేదా ఇతరులను నిందించడం వంటి పనులకు దూరంగా ఉండాలి.

4. దాన గుణం – పరోపకారం

మన శక్తి కొలది సన్యాసులకు, బ్రహ్మచారులకు మరియు అర్హులకు సత్పాత్ర దానము చేయాలి. ఇచ్చే గుణమే మనల్ని భగవంతునికి దగ్గర చేస్తుంది.

5. ఉజ్జీవన మార్గం

మనం చేసే ప్రతి పని భగవత్ ప్రీతికరంగా ఉండాలి. ఈ వ్రత నియమాలను పాటిస్తూ, సంతోషంతో ఆత్మోద్ధరణకు దారి చూపే మార్గంలో పయనించాలి. ఈ ధనుర్మాసమంతటా శ్రీకృష్ణ సేవలోనే మన కాలమంతా గడపాలి.

సారాంశం

ఆండాళ్ తల్లి ఈ పాశురం ద్వారా గోపికలకు అంతరార్థాన్ని బోధించారు. భగవంతుని చేరడానికి కేవలం పూజలు సరిపోవుబీ మనసులో నిర్మలత్వం, ఇంద్రియాలపై నియంత్రణ, ఇతరుల పట్ల కరుణ కలిగి ఉండాలి. దేహ భోగాలను విడిచి, పరమాత్మ పాదాల చెంత శరణాగతి పొందడమే ఈ వ్రత లక్ష్యం. ఇది మన పూర్వజన్మ పాపాలను హరించి, మోక్ష మార్గానికి సోపానంగా నిలుస్తుంది.

**-రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## 'విశ్వభారతి'ని సందర్శించిన అక్కినేని వెంకట్ దంపతులు



**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక విశ్వభారతి పాఠశాలకు ప్రముఖ సినీ నటుడు నటసామ్రాట్ కీ॥శే॥ అక్కినేని నాగేశ్వరరావు పెద్ద కుమారుడైన ప్రముఖ సినీ నిర్మాత అక్కినేని వెంకట్, వారి సతీమణి శ్రీమతి శివ జ్యోత్స్న లు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు విశ్వభారతి పాఠశాలలోని అక్కినేని నాగేశ్వరరావు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వభారతి పాఠశాలతో అక్కినేని కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తరువాత అక్కినేని వెంకట్ దంపతులను విశ్వభారతి వ్యవస్థాపకులు పొట్లూరి శ్రీమన్నారాయణ సత్కరించి, అక్కినేని కుటుంబం అంటే తన కుటుంబం అని భావించానని, నాడు అక్కినేని నాగేశ్వరరావు అందించిన ప్రోత్సాహం, వారి సూచనలను నేటికి మరవలేనని విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. క్రమశిక్షణను అవలంబిస్తూ, విలువలతో కూడిన విద్యను అందించడంలో విశ్వభారతి ముందు ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్. శ్రీనివాస్, సి.ఈ.ఓ నీలిమ, ప్రిన్సిపాల్ రాధ, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## గోకాఫ్ 120 ఎం.ఎల్. నూతన ప్యాక్ మార్కెట్‌లోకి విడుదల






**విజయవాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** నాలుగు దశాబ్దాలకు పైగా ఘనచరిత్ర కలిగిన, ఆరోగ్య పరిరక్షణ రంగంలో ప్రసిద్ధి గాంచిన కంపెనీచే తయారు చేయబడిన ఫిజికెమ్ వారి గోకాఫ్ ఇప్పుడు మార్కెట్‌లో 120 ఎం.ఎల్. ప్యాక్‌తో అందుబాటులోకి వచ్చిందని ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సీసీ కేశవరావ్ తెలిపారు. గోకాఫ్ 120 ఎం.ఎల్. బాటిల్ ఆవిష్కరణ కార్యక్ర మాన్ని మహాత్మాగాంధీ రోడ్డు టిక్కిల్ రోడ్డులలోని హెూటల్ మానర్ ఫుడ్ ప్లాజాలో బుధవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ కేశవరావ్ మాట్లాడుతూ, గోకాఫ్ గత 20 ఏళ్ళుగా దక్షిణ భారతదేశం వ్యాప్తంగా మార్కెటింగ్ చేయబడుతుం దన్నారు. ప్రస్తుతం 120 ఎం.ఎల్. ప్యాక్‌తో ఆవిష్కరించిన బాటిల్‌లో 20 ఎం.ఎల్. కన్స్యూమర్‌కి లైఫ్ టైం ఆఫర్ ఇస్తున్నామన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో దిగ్విజయంగా మార్కెట్ పూర్తిచేసిన అనంతరం రాబోయే 2026లో సంపూర్ణంగా భారతదేశానికి విస్తరించే ఆలోచనలో కంపెని యాజమాన్యం ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద కాలేజ్ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ హిమసాగర చంద్రమూర్తి మాట్లాడుతూ, ఇటీవల రెండేళ్ళ నుండి ఎల్లోపతి కాఫ్ సిరఫ్ వాడడం వల్ల ఏర్పడిన దుష్పరిణామాలు నివారించాలంటే ఆయుర్వేద విధానంలో తయారుచేయబడిన గోకాఫ్ సిరఫ్ వాడడం అత్యంత రక్షణ అని తెలిపారు. ఆవిష్కరణలో పాల్గొన్న ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బాలివుట్ నటీమణి నైనా గంగూలి మాట్లాడుతూ, గోకాఫ్ పూర్తిగా ఆయుర్వేదంతో కూడుకుందని, హైలి ఎఫెక్టీవ్ అండ్ 100 శాతం సేఫ్ అని తెలిపారు.

## న్యాయవాదుల సమస్యలు తక్షణమే పరిష్కరించండి

● రాష్ట్ర న్యాయశాఖ మంత్రికి మాజీ అధ్యక్షులు సోము కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బీజీపీ నాయకుల వినతి





**విజయవాడ లీగల్,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** న్యాయవాదుల సమస్యల తక్షణ పరిష్కారం కోసం బుధవారం మాజీ అధ్యక్షులు అయిన సోము కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్ర పసాద్ మరియు తెలుగు దేశం పార్టీ సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ సమక్షంలో లా మరియు న్యాయశాఖ, మైనారిటీ వెల్ఫే ర్ మంత్రి ఎన్.ఎం ఫరూక్ ని బెజవాడ బార్ అధ్యక్షులు ఎ కె బాష, కార్యదర్శి కె.వి.రంగారావు గవర్నింగ్ బాడీతో కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో న్యాయస్థానాల నందు జూనియర్ సివిల్ కోర్టు పరిధి 20 లక్షల నుండి పది లక్షల వరకు తగ్గించవలెనని దాని వలన జూనియర్ కోర్టుల నందు పని భారం తగ్గి సత్వర న్యాయం జరుగుతుందని మరియు ప్రస్తుత ప్రభుత్వ మేనిఫెస్టో లో పొందుపరిచిన జూనియర్ న్యాయవాదుల స్టైఫండ్ న్యాయమిత్ర రుసుమును ప్రతి జూనియర్ న్యాయవాదికి వెంటనే విడుదల చేయాలని, ఇతర రాష్ట్రాలలో అమలు చేసిన విధముగా మన రాష్ట్రంలో కూడా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ చట్టం చేయాలని, అదేవిధంగా విజయవాడ కోర్టు కి గల క్రిమినల్ అప్పీల్ అవకాశాన్ని తిరిగి క్రిమినల్ డివిజన్ ద్వారా పునః కల్పించాలని మరియు ఇతర సమస్యలపై అర్జీ పత్రమును మంత్రిగారికి సమర్పించారు. దానిపై పై సమస్యలన్నీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టిలో పెట్టి అమలు చేసే విధంగా తాను కృషి చేస్తాను అని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు సోము కృష్ణమూర్తి మరియు సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్ క్రిమినల్ డివిజన్ మరియు న్యాయమిత్ర ఆవశ్యకతని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ చైర్మన్ గా ఎన్నికైన షిబ్లి కి అధ్యక్షులు ఎ కె బాష బెజవాడ బార్ అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ పేద ధనిక వర్గ భేదం లేకుండా విజయవాడ నగర వాసులందరికీ మానవహక్కుల ఉల్లంఘన జరిగినప్పుడల్లా బెజవాడ బార్ ఆఅసోసియేషన్ ముందు ఉండి బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని మంత్రి ఫరూక్ కి వివరించారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా కైలా రామకృష్ణ



**పెడన,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ప్రిన్సిపాల్ జిల్లా జడ్జ్ కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిగా (జీపీ) కైలా రామకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఉత్తర్వులు జారీచేసారు. పెడన నియోజకవర్గం గూడూరు గ్రామానికి చెందిన ఆయన గతంలో జిల్లాకోర్టు లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా బందరు జిల్లా కోర్ట్ లో రామకృష్ణ న్యాయవాదిగా సేవలు అందిస్తున్నారు. కైలా నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

## బాల్యవివాహాలు అరికడదాం.. మంచి సమాజాన్ని నిర్మిద్దాం..



**పెడన,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** బాల్య వివాహాలను అరికట్టి మంచి సమాజాన్ని నిర్మిద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం పోలవరం రామరాజుపాలెం గ్రామాలలో బుధవారం సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐ సి డి ఎస్) ఆధ్వర్యంలో బాల్య వాహాల నిర్మూలన కు వందరోజుల జాతీయ ప్రచారం కార్యక్రమం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు కామేశ్వరి ఖాళీరాణి నిర్మల అరుణ తదితరులు మాట్లాడుతూ యుక్త వయస్సు దాటేవరకు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం నిషేధమని అని అన్నారు. బాలికల చదువు సమాజానికి అభివృద్ధని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో 4జి సెల్ టవర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

–కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి



**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేట్ పోటీని తట్టుకుని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కాకినాడ జిల్లాలో డిజిటల్ కనెక్టివిటీ కి దూరంగా ఉన్న ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ కొత్త 4జి టవర్లు ఏర్పాటు చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం లోక్ సభలో సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ పై జరిగిన చర్చలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ అంశాన్ని లేవనెత్తారు. కాకినాడ జిల్లాలో ఏజెన్సీ, తీర ప్రాంతాల్లో చాలాచోట్ల సెల్యూలర్ టవర్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారాని తెలిపారు, దీన్ని అధిగమించేందుకు కాకినాడ జిల్లాలో ఏలేశ్వరం, గండేపల్లి, పెద్దాపురం రూరల్ ప్రాంతాలు,ఉప్పాడ- కొత్తపల్లి తీర ప్రాంతాల వంటి కీలక ప్రదేశాల్లో 10 కొత్త బిఎస్ఎన్ఎల్ 4జి టవర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్త 4జి టవర్లు ఏర్పాటు కోసం ఇప్పటికే సంబంధిత అధికారులకు వివరాలు అందించడం జరిగిందని, కేంద్రం వెంటనే స్పందించి త్వరితగతిన 4జి టవర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## ఇంటి పన్ను వసూలుకు వినూత్న మార్గం




**విస్సన్నపేట,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఒక గ్రామ పంచాయతీ పరిధిలో రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కోటి రూపాయల వరకు ఇంటి పన్నులు వసూలు కావలసి ఉన్నదని వాటి వసూలుకు వినూత్న వరవడికి శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి సచివాలయ ఉద్యోగులతో కలిసి బాకీ ఉన్న యజమాని ఇంటికి వెళ్లి సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండ పట్టు శాలువాలతో సన్మానించి తమకు కట్టవలసిన బాకీ త్వరితగతిన కట్టవలసిందిగా కోరనున్నట్లు తెలుస్తోంది.

## సైన్స్ తో దేశాభివృద్ధి సాధ్యం.. ఆకట్టుకున్న ప్రాజెక్టులు



**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** కాకినాడ అర్బన్ మండలి స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను బుధవారం రాజీవ్ గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, ఆనందభారతి నందు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు మొత్తం 128 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ ఉప విద్యాశాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ తో దేశాభివృద్ధి సాధ్యం అని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్రీయ ఆలోచనా శక్తి, సృజనాత్మకత ఈ ప్రదర్శనలో స్పష్టంగా కనబడిందని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేస్తాయని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి%-%1 టి.జి. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక విజ్ఞానాన్ని అలవర్చుకోవడం ఎంతో అవసరమని, ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఆ దిశగా ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. మండల విద్యాశాఖాధికారి%-%2 సి.హెచ్. రవి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండటం ఆనందకరమని, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల నిబద్ధత ఈ కార్యక్రమాన్ని అత్యంత అద్భుతంగా మార్చాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.వి సుబ్బలక్ష్మి, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జి.వి.ఎస్ ఎన్ మూర్తి, పుష్పగిరి, కె.ఎన్.వి ప్రసాద్, మూర్తి, బాలవేదిక కన్వనర్ నోరి బలరామకృష్ణ, కౌశల్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు. మొత్తంగా ఈ వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల సృజనాత్మకతకు, విజ్ఞానానికి ప్రతిబింబంగా నిలిచి, హాజరైన వారందరిలో శాస్త్ర విజ్ఞానంపై మరింత ఆసక్తిని కలిగించింది.

## ప్రయోగాత్మక ప్రాజెక్టులు నిర్వహించడం ద్వారా విద్యార్థులు దేశానికి పేరు తేగలరు.. ఎంఈఓ రవీందర్





**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** పాఠశాల దశలోనే ప్రయోగాత్మక ప్రాజెక్టులు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు దేశానికి పేరు తెచ్చిపెట్టగలరని పెనుగంచిప్రోలు మండల విద్యాశాఖ అధికారి ( ఎం ఈ ఓ) డి రవీందర్ అన్నారు. బుధవారం నాడు పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఎంఈఓ రవీందర్, హెచ్ఎం కె జలజ విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించారు. తాము నేర్చుకున్న సైన్స్ అంశాలను పొందుపరిచి విద్యార్థులు మంచి మంచి ప్రాజెక్టులు, నమూనాలు తయారు చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల హై స్కూల్ వారు తయారుచేసిన వరదల అలారం, ఆరోగ్యము పరిశుభ్రత నమూనా, చలనాలు రకాలు, ముండ్లపాడు విద్యార్థులు తయారుచేసిన పంబన్ బ్రిడ్జి నమూనా, హైడ్రాలిక్ లిఫ్ట్, కె.వి.ఆర్ హై స్కూల్ పిల్లలు తయారు చేసిన కాంతి విక్షేపణం నమూనా ఆకట్టుకున్నాయి. శుక్రవారం నాడు విజయవాడలో జరగబోయే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కు మండలం నుండి ప్రాజెక్టులు వెళతాయని ఎంఈఓ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, మునిపోయిన నాగరాజు, స్వర్ణలత, అనూష సీఆర్పీలు సాంబ ,బాబు , చందు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ ఉద్యోగాలు సాధించిన అక్కాచెల్లెళ్లు

-రత్నశ్రీ, జయశ్రీ లను అభినందించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూరు,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మహిళా కానిస్టేబుల్స్ గా ఉద్యోగా లు సాధించిన అక్కాచెల్లెళ్లు రత్నశ్రీ, జయశ్రీ లను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలోని వెల్లటూరు శివారు భీమవరప్పాడు గ్రామానికి చెందిన వంగూరు చిట్టిబాబు భవానిపురం పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నారు.ఆయన ఇద్దరు కుమార్తెలు రత్నశ్రీ, జయశ్రీలు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన కానిస్టేబుల్స్ ఉద్యోగాలకు అర్హత సాధించి నియామక పత్రాలు పొందారు.వీరు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ను ఇబ్రహీంపట్నంలో కలిశారు. వారికి ఎమ్మెల్యే శాలువాలు కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. భవిష్యత్తు లో ఇంకా ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి పదవి విరమణ తో వారికి ఘనంగా సన్మానం



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ధర్మ కర్తల మండలి పదవి కాలం పూర్తి కావడం తో బుధవారం శ్రీ అమ్మవారి దేవస్థానంలో ధర్మకర్తల మండలి పదవి విరమణ సందర్భముగా ధర్మకర్తల మండలి వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ పురోహితులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు, తీర్థప్రసాదములు అందజేసినారు. ఈ సందర్భంగా చైర్మన్ జంగాల శ్రీనివాసరావు మరియు ధర్మకర్తల కు తమ పదవీకాలంలో సహకరించిన యావన్మంది సిబ్బందికి ధన్యవాదములు తెలిపినారు. అనంతరం వారికి పూల మాలాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, దేవాలయ సిబ్బంది, కళ్యాణకట్ట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఆసుపత్రిలో విషాదం

● ఫిట్స్ వచ్చి కిందపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి





**చిన్న అవుటపల్లి (గన్నవరం),డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. పనులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) రావడంతో కిందపడి ఒక భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు.?మృతుడు పెద్ద అవుటపల్లి గ్రామానికి చెందిన కాటూరి రాము (42) గా గుర్తించారు. డిసెంబర్ 16, మంగళవారం (నిన్న) సిద్ధార్థ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవనంపై రాము పనులు చేస్తుండగా, ఒక్కసారిగా మూర్ఛ రావడంతో అదుపుతప్పి కిందపడిపోయారు. తీవ్ర గాయాలైన ఆయన్ను వెంటనే ఆసుపత్రిలోని అత్యవసర విభాగానికి తరలించి చికిత్స అందించినప్పటికీ, ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో రాము తుదిశ్వాస విడిచారు.

**కుటుంబ సభ్యుల ఆవేదన:** రాము మృతితో పెద్ద అవుటపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మరణించడంతో భార్యాపిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఆసుపత్రి వద్దకు చేరుకున్న బంధువులు, తోటి కార్మికులు రాము మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వైఎస్ జగన్ నిన్ను, నీ పార్టీ నేతలను రాష్ట్రంలో తిరగనివ్వం..

తెలుగు యువత హెచ్చరిక..!!




**విజయవాడ సెంట్రల్, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** విజయవాడ జోజీనగర్ బాధిత 42 ప్లాట్ల యజమానులను కలిసి ఓదార్చే నెపంతో రాష్ట్ర ప్రభుత్వంపై విషం కక్కిన వైఎస్ జగన్ ఇంకా నువ్వు మార లేదని ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి పైలా సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద,మంత్రి నారా లోకేష్ మీద,విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మీద జగన్ చేసిన ఆరోపణల్లో ఎంతవరకు నిజం ఉందో జగన్ కు తెలుసునా ఆయన ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో ఉన్న ఒక ప్రైవేటు కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా చొరబడలేదని ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్ కు తెలియదా అన్నారు. ప్రజలకు ఏదైనా అన్యాయం జరిగితే అండగా ముందుండి సమస్యలు తీర్చడంలో ఎన్డీఏ కూటమి జగన్ కన్నా కూడా ఒక్క అడుగు ముందుగానే ఉంటుందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎమ్మెల్యే సుజనా చౌదరి లు సమన్వయంతో అంతర్గతంగా ఒక న్యాయవాద కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు అండగా నిలబడాలనే తాపత్రయంతో వారికి న్యాయం చేయాలనే దృష్టితో పని చేస్తూ ఉంటే..జగన్ అర్థరహితమైన విమర్శలు బాధిత ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. జగన్ తప్పుడు విమర్శలు చంద్రబాబు నాయుడు మరియు ఎన్డీఏ కూటమి నాయకులే ప్రధాన ఎజెండాగా సాగుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు జగన్ పార్టీని 11 సీట్లకే పరిమితం చేసిన ఇంకా ఆయన బుద్ధి మార్చుకోకుండా విష ప్రచారం చేస్తూ తన వక్రబుద్ధిని చూపించుకుంటున్నాడన్నారు. వైయస్ జగన్ గుర్తుపెట్టుకో వలన అతను ఇదే పంథా కొనసాగిస్తే రాష్ట్రంలో జగన్ ను, ఆయన పార్టీ నేతలను తమ తెలుగు యువత తిరగనివ్వదని హెచ్చరిస్తున్నామనీ ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి పైలా సతీష్ హెచ్చరించారు.

## జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలుకు అభినందనల వెల్లువ



**విస్సన్నపేట,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి పెద్దలు నూతన తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ కు సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో పట్టు శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఆర్.బి.ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, సీనియా టిడిపి నాయకులు వల్లభనేని వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ భాస్కరరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188